

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## జీపీఎస్‌జిఓను రద్దు చేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల హర్షం

**నెల్లూరు అర్బన్, జులై 16, ప్రభాతవార్త** గత ప్రభుత్వంలో సిపిఎస్ ఉద్యోగులును (కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం) జీపీఎస్ ఉద్యోగులగా మార్చుతూ ఇచ్చిన జీపీఎస్ జిఓను రద్దు చేస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకొన్న నిర్ణయం పట్ల నెల్లూరు జిల్లా అధ్యక్షులు మన్నేపల్లి పెంచలరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారుపల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి పట్ల హర్షం వ్యక్తం చేసారు. అనంతరం సిపిఎస్ ఉద్యోగులకు సంబంధించి రాష్ట్ర ఎన్‌జిఓ సంఘ నాయకులు జీపీఎస్ వలన కలిగే నష్టాలను పలు దఫాలు గత ముఖ్యమంత్రికి తెలిపిన వినిపించుకోలేదని, అదే విధంగా గత ప్రభుత్వంలో ఉద్యోగులపై అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలని, సీపీఎస్‌ను రద్దు చేసి ఓపిఎస్‌ను పునరుద్ధరించాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేసారు. గత ప్రభుత్వంలో ఉద్యోగులకు పెన్షనర్లకు జీతాలు కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు పెన్షనర్లకు జీతాలు కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు 15వ తేదికి కూడా వచ్చేవి కావని ఇప్పటి చంద్రబాబు ప్రభుత్వం వచ్చిన తర్వాత 1 లేదా 2వ తేదీలలోనే జీతం పడిందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వెంకటస్వామి, అసోసియేట్ అధ్యక్షులు ఆంజనేయవర్మ, ఆర్గనైజింగ్ కార్యదర్శి రామకృష్ణ, ఉపాధ్యక్షులు కరుణమ్మ, మధు, కృష్ణం రాజు, శ్రీధర్, కృష్ణకుమార్, సంయుక్త కార్యదర్శులు గిరిధర్, పెంచలయ్య, విజయ కుమార్, రాజేంద్ర ప్రసాద్, సువర్ణ, సిటి అధ్యక్షులు రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రముఖ కవి గుంటూరు శేషేంద్ర శర్మ చిత్రపటం ఆవిష్కరణ





**నెల్లూరు అర్బన్, జులై 16, ప్రభాతవార్త** ప్రముఖ కవి అంతర్జాతీయ కీర్తిఘటించిన గుంటూరు శేషేంద్ర శర్మ చిత్రపటాన్ని తోటపల్లి గూడూరు గ్రంథాలయంలో ఆవిష్కరించారు. మంగళవారం రచయితలు పాల్గొన్న ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ శాఖ కార్యదర్శి కుమార్ రాజా ఈ చిత్రపటాన్ని ఆవిష్కరించి ఉపన్యసించారు. ముందుగా స్థానిక ఎంపిడిఓ చిత్తూరు జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పలమనేరు బాలాజీ చిత్రపటాన్ని వారికి అందజేసారు. అనంతరం వారికి అందజేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుమార్ రాజా మాట్లాడుతూ స్వగ్రామమైన తోటపల్లి గూడూరులో వారి చిత్రపటాన్ని ఆవిష్కరించడం అరుదైన సంఘటన అని అన్నారు. అంతే కాకుండా గ్రంథాలయంకు శేషేంద్ర పేరు పెట్టేందుకు కూడా కృషి చేస్తానని అన్నారు. జిల్లాలోని రచయితలు దాదాపు 150 పుస్తకాలు గ్రంథాలయంకి బహుమానంగా అందజేయడం కూడా అభినందనీయమన్నారు. పలమనేరు బాలాజీ మాట్లాడుతూ ప్రఖ్యాతిగాంచిన శేషేంద్ర స్వగ్రామంలో ఈ కార్యక్రమం నిర్వహించడం చాలా ఆనందదాయకమన్నారు. ఇలాగే వారి సాహిత్యాన్ని కూడా ప్రజల్లోకి, ముఖ్యంగా యువకు తీసుకెళ్లేందుకు జిల్లా రచయితలు కృషి చేయాలని కూడా అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కుమార్ రాజా, చిత్తూరు జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు తోటపల్లి గూడూరు ఎంపిడిఓ పలమనేరు బాలాజీతో పాటు కవులు ఈతకోట సుబ్బారావు, పాతూరి అన్నపూర్ణ, గోవిందరాజులు సుభద్రాదేవి, పెరుగు రామకృష్ణ, అవ్వారు శ్రీధర్ బాబు, పాయసం సుబ్రమణ్యం, గుండాల నరేంద్రబాబు, బి. శ్రీమన్నారాయణ టేకుమళ్ళ వెంకటప్పయ్య, గ్రంథాలయం అధికారి మానస, శేషేంద్ర శర్మ, కుటుంబ సభ్యులు గుంటూరు సుబ్రమణ్యం, శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

## విట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థిని మిస్సింగ్



**కావలి, జులై 16 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని విట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ మూడవ సంవత్సరం చదువుతున్న షేక్ అస్మా కనపడటం లేదని కావలి టు టౌన్ పోలీస్ స్టేషన్‌లో కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. కావలి టు టౌన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసరావు కేసు నమోదు చేసి వివరాలు వెల్లడించారు. గుడ్లూరు మండలం తెట్టు గ్రామానికి చెందిన షేక్ హసీన్ బాషా కుమార్తె షేక్ అస్మా కావలి విట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ మూడవ సంవత్సరం చదువుతుంది. ఈ నెల 11వ తేది ఈ విద్యార్థిని తన సోదరి రేష్మాతో కలిసి తండ్రి మోటార్‌సైకిల్‌పై కళాశాలకు వెళ్లారు. అదే రోజు సాయంత్రం కళాశాల ముగిశాక అస్మా బస్సు ఎక్కలేదని ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ వచ్చినట్లు తెలిపారు. కళాశాల సెక్యూరిటీని విచారించగా 11వ తేది మధ్యాహ్నం 3.30 గంటలకు కళాశాల నుంచి వెళ్లిపోయిందని చెప్పారన్నారు.ఆమె జాడ తెలియకపోవడంతో మంగళవారం టు టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

## సివిల్‌సప్లయ్ గౌడౌన్ తనీకి చేసిన తహసిల్దారు



**సంగం జులై 16 ప్రభాతవార్త** సంగం మండలం జెండాదిబ్బ గ్రామంలోని సివిల్‌సప్లయ్ గోడౌన్‌ను తహసిల్దారు రమాదేవి పరిశీలించారు. గౌడౌన్‌లో బియ్యం నిలువలు,రికార్డులు పరిశీలించారు. అనంతరం ఆమె గోడౌన్‌లో సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈకార్యక్రమంలో ఆమె వెంట రెవిన్యూ సిబ్బంది ఉన్నారు.

## వేడుకగా పీర్ల పండుగ వేడుకలు



**బుచ్చి జులై 16 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలోని ఖాజనగర్‌లోని పీర్ల చావిడి వద్ద ముస్లీం సోదరులు పీర్ల పండుగను 15 రోజులు పాటు నిర్వహిస్తారు. పండుగలలో భాగంగా 8 వ రోజు మహిళలు పెద్దఎత్తున తరలివచ్చి పీర్లకు చాదర్లు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ముస్లీం మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రసాదాలు పానకాలు పంటిపెట్టారు. కులమతాలకు అతీతంగా భక్తులు పాల్గోని ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. పీర్ల చావిడి వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో యువత పెద్దఎత్తున పాల్గొన్నారు.

## రవాణా శాఖ మంత్రిని అభినందించిన వేమిరెడ్డి దంపతులు



**కోవూరు జూలై 16 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, క్రీడల శాఖ మంత్రి రామ్‌ప్రసాద్‌రెడ్డిని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు అమరావతి సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి సత్కరించారు. అనంతరం వివిధ అంశాలపై మంత్రితో చర్చించారు.

# రొట్టెల పండుగకు భారీ బందోబస్తు

### పోలీస్ అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పి కృష్ణకాంత్



**నెల్లూరు క్రైం, జులై 16, ప్రభాతవార్త** ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రొట్టెల పండుగకు సుమారు 2 వేల మంది పోలీసు ఫోర్స్‌తో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పి కృష్ణకాంత్ వెల్లడించారు. కవాతు మైదానంలో మంగళ వారం పండుగ బందోబస్తుకు కేటాయించిన పోలీసు అధికారులకు, సిబ్బందికి ఎస్పి తగు సూచనలు చేశారు. ఆయన మాట్లాడుతూ బుధవారం నుండి ఈ నెల 21వ తేది వరకు జరగనున్న రొట్టెల పండుగకు వచ్చే భక్తులకు ఎలాంటి విఘాతం కలగ కుండా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ప్రధాన దర్గా ఘాట్ ఏరియా, ట్రాఫిక్, పార్కింగ్ ఏరియాలను సెక్టార్‌లుగా విభజించి నిర్వహించాల్సిన విధులను క్షుణ్ణంగా సిబ్బందికి వివరించారు. ఐదు రోజులు పాటు జరిగే ఈ ఉత్సవాలలో ప్రధానమైన గంధ మహోత్సవం నాడుమరింత పటిష్టంగా విధులు నిర్వహించాలని సూచించారు. దర్గా ముఖ,వెలుపల పాయింట్‌లలో ఉండే రద్దీకి తగ్గట్లుగా అన్ని జాగ్రత్తలు తీసుకో వాలని ఆదేశాల జారీ చేశారు. దర్గా పరిసర ప్రాం తాలు డ్రోన్, సిసి కెమెరాల నిఘా నీడలో 24 గం టల పాటు కంట్రోల్ రూం పర్యవేక్షణ ఉంటుందని వివరించారు. రొట్టెల పండుగలో వాహనాల పా ర్కింగ్ అనేది కీలకమని, బయట నుండి వచ్చే వాహనాలకు కేటాయించిన పార్కింగ్ ప్రదేశాలలో మాత్రమే ఉంచాలని పేర్కొన్నారు. సెక్టార్ ఇంచార్జి ఆఫీసర్‌లు షిఫ్ట్‌లకు అతీతంగా సిబ్బందికి బ్రీఫింగ్ నిర్వహించి విధులలో నిమగ్నంచేయాలని, అదే విధంగా విధులు అనంతరం కూడా సెక్టార్ సిబ్బంది అందరికీ డీ బ్రీఫింగ్ నిర్వహించాలని సూచించారు. అందరూ మాన్ పాక్స్, పబ్లిక్ అడ్రెస్ సిస్టంను విరివిగా ఉపయోగించి కమ్యూనికేషన్ గ్యాప్ లేకుండా చూసుకోవాలని సిబ్బందికి తెలిపారు. అందరూ సమయపాలన పాటిస్తూ, ప్రతి ఒక్కరు ఐడి కార్డు, విజిల్, రైన్ కోట్, డ్యూటీ పాస్‌పోర్ట్‌లతో ఎవరికి నిర్ణయించిన ప్రదేశాల్లో వారు తప్పక హాజరుగా వుండాలన్నారు. ఎవరైనా అలసత్వం ప్రదర్శించిన, గైర్హాజరు అయినట్లయితే తప్పకుండా శాఖా పరమైన చర్యలు తీసుకోబడుతాయని హెచ్చరించారు. పోలీసు సిబ్బంది మానవతాదృక్పదంతో వ్యవహరించి విధులు నిర్వహించాలని కోరారు. బోటింగ్ పాయింట్‌లలో పరిమితికి మించి, లైఫ్ జాకెట్‌లు లేకుండా యాత్రికులు బోటు షికారు చేయనీకూడదన్నారు. ఇతర విభాగాలతో సమన్వయము చేసుకుంటూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు విజయవంతం చేయాలని సిబ్బందికి సూచించారు. సెంట్రల్ క్రైం స్టేషన్ అధికారులు, సిబ్బంది ఈ ఉత్సవాలలో జరిగే దొంగతనాలు, నేరాలను అరికట్టే క్రమంలో ముందస్తు చర్యలుచేపట్టాలని ఆదేశించారు. మొత్తం బందోబస్తు పోలీస్ సిబ్బంది, అధికారులకు అనుకూలంగా ఉండేలా తగినవసతితో పాటు భోజనాల ఏర్పాట్లను ఎస్పి పరిశీలించారు. అనంతరం దర్గా లోపల, చుట్టు పక్కల పరిసరాలను సందర్శించి అధికారులకు తగిన సూచనలు చేశారు

# టిడ్కో గృహ సముదాయాన్ని మహానగరంగా తీర్చిదిద్దుతా !

### గృహ యజమానులందరూ ఇళ్లలో చేరాలి !!

### కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి



**కావలి, జులై 16 ప్రభాతవార్త** కావలి పట్టణ మున్సిపాల్టీ పరిధిలోని మద్దూరుపాడులో నిర్మించిన టిడ్కో గృహ సముదాయాన్ని మహానగరంగా తీర్చిదిద్దుతానని కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి తెలిపారు. టిడ్కో గృహాలలో గృహ యజమానులందరూ వెంటనే ఇళ్లలో చేరాలని ఆయన పిలుపుని చ్చారు. కావలి మద్దూరుపాడులో నిర్మించిన టిడ్కో ఇళ్ల సముదాయాన్ని మంగళవారం అన్ని శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. పలు ఇళ్లలోకి వెళ్లారు. అక్కడ వారి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ఈ సముదాయంలో ఏర్పాటు చేసిన ఇళ్లు, పార్కు, నీటి ట్యాంక్, రోడ్లు, డ్రైనేజిలను అధికారులతో ఎమ్మెల్యే క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం సముదాయం ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొని టిడ్కో గృహాల యజమానుల కష్టాలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు సిద్దంగా వున్నారన్నారు. పనులు త్వరితగతిన పూర్తి చేయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. టిడ్కో ఇళ్ల ఆవరణలో నీటి సమస్య తీవ్రంగా వుందన్నారు. ఇకపై పుష్కలంగా నీరు అందిస్తామన్నారు. నెల లోపు కరెంటు సమస్యను పూర్తిగా పరిష్కరిస్తామన్నారు. పాములు సంచరించకుండా ఆవరణం శుభ్రంగా వుంచుతామన్నారు. పార్కులలో మొక్కలు నాటుకుని సంరక్షించాలన్నారు. ఆర్గానిక్ కూరగాయలు పండించుకోవచ్చునన్నారు. పార్కులు కూడా పరిశుభ్రంగా వుంచుకుని ఉపయోగించు కోవాలన్నారు. టిడ్కో గృహ యజమానులు ఒక అసోసియేషన్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ గృహ యజమానులందరూ ఓటరు కార్డులు, రేషన్‌కార్డులు, ఆధార్ కార్డులు టిడ్కో ప్రాంతానికి మార్చుకోవాలన్నారు. తద్వారా రేషన్ ఈ ప్రాంతంలోనే తీసుకోవచ్చునన్నారు.టిడ్కో గృహ యజమానుల ఓట్లు అన్ని ఒకే చోట వుండటంతో నాయకులు వచ్చి అభివృద్ధి పనులు చేస్తారన్నారు. ఇక్కడి జనాభాను బట్టి ముగ్గురు కౌన్సిలర్లు వుంటారన్నారు. అప్పుడు అభివృద్ధి వేగవంతమౌతుందన్నారు. కావలి పట్టణానికి అమృత పథకం ద్వారా రావాల్సిన నిధులు ఐదు సంవత్సరాలుగా రానీయకుండా కావలి ప్రజల దాహార్తిని తీర్చని కావలి కాలకేయుడు, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అని దుయ్యబట్టారు. అభివృద్ధి చేసే చంద్రబాబు ప్రజలకు అండగా వుంటారని తెలిపారు. ఒక సంవత్సరం లోపు అమృత పథకం ద్వారా నీటిని కావలి ప్రజలకు అందజేస్తానని తెలిపారు. గృహ యజమానులందరూ ఇళ్లలో చేరాలని, ఇళ్లలో చేరిన వారికి ప్రభుత్వం ఏదైనా లబ్ది చేకూర్చవచ్చు నన్నారు.అది వృధా కాకుండా వుండటం కోసం అందరు ఇళ్లలో చేరాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. సాంకేతిక కారణాల వల్ల రుణాలు రాని వారికి రుణం వచ్చేలా కృషి చేస్తానన్నారు. ప్రజలకు సేవకుడుగా పనిచేస్తానన్నారు. టిడ్కో గృహాల సముదాయంలో ఎలాంటి సమస్య వచ్చినా టిడిపి పార్టీ తరపున పరిష్కరించేందుకు కావలి పట్టణ టిడిపి అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్‌బాబును ఇన్‌చార్జ్‌గా నియమిస్తున్నానని ఎమ్మెల్యే కావ్య తెలిపారు. టౌన్ బస్సు సౌకర్యం కూడా కల్పిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కావలి ఆర్డీవో వి.కె.శీనానాయక్, మున్సిపల్ కమిషనర్ శ్రావణ్‌కుమార్, విద్యుత్ శాఖ ఇఇ బెనర్జీ, టిడ్కో ఇఇ ఉమాశంకర్ శాస్త్రి, టిడిపి పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్‌బాబు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షుడు మన్నవ రవిచంద్ర, లీగల్ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, పట్టణ మహిళా అధ్యక్షురాలు అర్షియాబేగం, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి భరత్‌కుమార్‌యాదవ్, జనసేన పట్టణ అధ్యక్షుడు పొబ్బా సాయివిఠల్, 1వ వార్డు నాయకులు కొండా వెంకట్రావు,పిలిమెట్ల సుబ్రమణ్యం, కొమరా వెంకటేశ్వర్లు, రాపూరి మురళి, యానాది, 28వ వార్డు ఇన్‌చార్జ్ నాగిశెట్టి మాలకొండయ్యనాయుడు, టిడిపి జిల్లా రైతు ఉపాధ్యక్షులు బొట్లగుంట శ్రీహరినాయుడు, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గరుడవాహన ఉత్సవంలో పాండురంగడు



**కలువాయి జులై 16 ప్రభాతవార్త** మం డలకేంద్రమైన కలువాయిలో శ్రీరుక్మిణి పాండురంగస్వామి దేవస్థానం నందు 24 వ వార్షికోత్సవ వేడుకలలో భా గంగా మంగళ వారం గరుడవాహనం పైస్వామి వారు భక్తులకు దర్శ నమిచ్చారు. ఈకా ర్యక్రమంలో భాగంగా స్వామి ,అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. సాయంత్రం ఉభయకర్తలు ఇంటి వద్ద నుండి సాంప్రదాయ బద్ధంగా స్వా మి వారికి పట్టు వస్త్రాలు సమర్పిం చా రు.ఆలయంలో ప్రాంగణంలో స్వామి వారి పల్లకీసేవ కార్యక్రమం భక్తులు వైభవంగా నిర్వహిం చారు .ఈకా ర్యక్రమానికి ఉభయకర్తలుగా గుండ్ల పల్లి పెదమస్తానయ్య ,మస్తా న్‌బా బు,వెంకట సుజాత, గుండ్ల పల్లి మనో జ్‌కుమార్ సాయిప్రియాంక దంపతులు వారి కుటుంబసభ్యులు వ్యవహా రించారు.

## భక్తుల భద్రత, పరిసరాల పరిశుభ్రత లక్ష్యంగా ఏర్పాట్లు పూర్తి



**నెల్లూరు టౌన్, జులై 16, ప్రభాతవార్త** రొట్టెల పండుగకు విచ్చేసే భక్తుల భద్రత, పరిసరాల పరిశుభ్రత లక్ష్యంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ సేథు మాధవన్ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం రొట్టెల పండుగ ఏర్పాట్ల గురించి బారా షహీద్ దర్గా ప్రాంతంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌లో వివిధ శాఖల అధికారులతో జాయింట్ కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ లక్షలాది మంది తరలివచ్చే రొట్టెల పండుగలో పరిశుభ్రతకు పెద్ద పీట వేశామన్నారు. బారా షహీద్ దర్గా ప్రాంతాన్ని వివిధ జోన్లుగా విభజించి ప్రతి జోన్‌కు అధికారులను నియమించి ఎప్పటికప్పుడు భక్తులకు అవసరమైన తాగునీటి వసతిని, పరిసరాల పరిశుభ్రతను పర్యవేక్షిస్తామన్నారు. స్వర్ణాల చెరువులోని నీటిని పరిశుభ్రంగా ఉంచామన్నారు. అదే విధంగా ఘాట్ పరిసర ప్రాంతాల్లో భక్తుల రద్దీకి అనుగుణంగా ఎప్పటికప్పుడు శుభ్రపరచడానికి అగ్ని మాపక శకటాన్ని సిద్దంగా ఉంచామన్నారు. దర్గా ప్రాంతంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌లలో వ్యాపారులు తయారు చేసే ఆహార పదార్థాలు రుచితగా ఉండేటట్లు తనిఖీలు నిర్వహిస్తామన్నారు. అదే విధంగా నెల్లూరు నగరంలోని 14 పార్కింగ్ ఏరియాల్లో తాగునీటి సౌకర్యం మొబైల్ టాయిలెట్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామ న్నారు. దర్గా పరిసర ప్రాంతాల్లోనే కాకుండా నెల్లూరు నగరాన్ని కూడా పరిశుభ్రంగా ఉంచేందుకు అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. రొట్టెల పండుగకు వచ్చే భక్తులు క్షేమంగా వచ్చి తిరిగి క్షేమంగా వెళ్లేందుకు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఉత్సవ కమిటీ చైర్మన్ ఖాదర్ భాషా, నెల్లూరు మున్సిపల్ అడిషనల్ కమీషనర్ శర్మద్, ఆర్డీఓ మలోల, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ముత్తుకూరు పంచాయితీలో కోట్ల రూపాయిలు అవినీతి



**ముత్తుకూరు, జులై 16, ప్రభాతవార్త** పారిశ్రామిక వాడైన ముత్తుకూరు మండలంలోని ముత్తుకూరు పంచాయితీలో కోట్ల రూపాయిలు అవినీతి జరిగిందని దీనిపై జిల్లా కలెక్టర్ సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సమగ్ర విచారణ బాధ్యులైన అధికారుల పైన చర్యలు తీసుకోవాలని సర్పంచ్ బూదూరులక్ష్మి అన్నారు. మంగళవారం ముత్తుకూరు సచివాలయం లో తన చాంబర్‌లో విలేకరుల సమావేశాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచాయితీలో జరుగు అభివృద్ధి గురించి చర్చలు జరిగితే నేను సర్పంచ్‌గా అధ్యక్షతగా నామమాత్రగా ఉందని ఉప సర్పంచి పూర్తి బాధ్యతలు వహించి నానా ఇబ్బందులకు గురిచేసిందన్నారు. అప్పటి పని చేస్తున్న పంచాయితీ కార్యదర్శి ఇద్దరు కుమ్మక్కయి. మేము చెప్పినట్లు చేయాలని లేకపోతే నేను ఇబ్బంది చేస్తామని సముదాయించారన్నారు. మేము ఎక్కడ చెబితే అక్కడ సంతకాలు పెట్టాలని లేకపోతే నీ అంతు చూస్తా అని బెదిరిస్తున్నారన్నారు. అప్పటి పంచాయితీ కార్యదర్శి నా ప్రమేయం లేకుండా కొన్ని బిల్లులకు దొంగ వేలిముద్రలు సృష్టించి, పోర్జరీ సంతకాలు పెట్టి డబ్బులు డ్రా చేశారన్నారు. ప్రతి విషయంలో మానసికంగా గురి చేసారన్నారు. ఈ మానసికనే బయట పెట్టేందుకు మీడియా ముందుకు వచ్చాను అన్నారు. అలాగే స్థానిక వైసిపి నాయకులు కూడా, నానా ఇబ్బందులు గురిచేసారన్నారు. అలాగే నా భర్తపై దాడి చేసి అక్రమ కేసు కూడా బనాయించారన్నారు. ఉప సర్పంచ్ భర్త చులకనగా మాట్లాడారన్నారు. ఉప సర్పంచ్ మహిళా, తోటి మహిళ అయినా చూడకుండా కించపరిచే విధంగా మాట్లాడుతూ హేళన చేస్తుందన్నారు. వైసిపి పార్టీకి రాజీనామా చేస్తున్నానని పంచాయితీలో జరిగిన అవినీతి అధికారులపైన నాయకులు పైన జిల్లా అధికార విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని, సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఈవిషయాన్ని ఆయన దృష్టికి కూడా తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నెల్లూరు శేషమ్మ పాల్గొన్నారు.

## చేజర్లలలోమొహరం వేడుకలు



**చేజర్ల జులై 16 ప్రభాతవార్త :** మండలకేంద్రమైన చేజర్లల దర్గా వద్ద గత రెండు రోజుల నుండి మొహరం వేడుకలు ముస్లీం యువకులు పెద్దలు వేడుకగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్బ ంగా మంగళవారం యువకులు పీర్లను ఎత్తుకొని గ్రామంలో మేళతాళల మధ్య ఊరేగింపు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. పీర్ల చావిడి కమీటి మెంబర్లు షేక్.నజీర్, షేక్. నజీర్ అహ్మద్, షేక్, దావూద్, షేక్ మహ్మద్ఆలీ, షేక్ ఫిరోజ్, ఆద్వర్యంలో మొహరం వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ వేడుకలలో గ్రామప్రజలు పెద్దఎత్తున పాల్గోన్నారు.

## సంగం ఆనకట్ట వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు



**సంగం జులై 16 ప్రభాతవార్త :** నెల్లూరులో రొట్టెలు పండుగు జరుగుతున్న నేపద్యంలో సంగం బ్యారేజి వద్ద అధికారులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. తహసిల్దారు రమాదేవి, ఎస్ఐ నాగార్జునరెడ్డి బ్యారేజి వద్ద ఏర్పాట్లు పరిశీలించారు. రెవిన్యూ ,పోలీసు అధికారుల సమన్వయంతో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ఈ ఏర్పాట్లు చేసినట్లు వారు తెలిపారు. నదిలో యాత్రికులు ఎవ్వరు దిగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్లు వారు తెలిపారు. ఐదు రోజులుపాటు బ్యారేజి వద్దఈ ఏర్పాట్లు ఉంటాయని అధికారులు తెలిపారు.

## ప్రధాని,సిఎం, డిప్యూటి సిఎంల చిత్రపటాలు బహుకరణ



**సీతారామపురం జులై 16 ప్రభాతవార్త :** సీతారామపురం మండలం బాలాయపల్లి సచివాలయంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఉదయగిరి నియోజకర్గం శాసనసభ్యులు కాకర్ల సురేష్ చిత్రపటాలను సీతారామపురం మండల సీనియర్నాయకులు ముట్టంశెట్టి చెన్నకేశవులు, తెలుగుయువతనాయకులు ఎదమ ప్రవీణ్కుమార్, ఆద్వర్యంలో బాలాయపల్లి సచివాలయంలో చిత్రపటాలను బహుకరించడం జరిగింది. అనంతరం ఎదమ ప్రవీణ్కుమార్ మాట్లాడుతు ఎన్డిఎ కూటమి అఖండ మెజార్టీతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన సందర్బంగా బాలయపల్లి సచివాలయంలో ఎన్డిఎ కూటమి నాయకులంతా చిత్రపటాలను బహుకరించడం జరిగింది. ఎన్డిఎ ప్రభుత్వం హయాంలో నెల రోజులలోనే ఇచ్చిన హామిలలో ముఖ్యమంగా మెగా డిఎస్సి, అన్నా క్యాంటిన్లు, వృద్దులకు 4 వేల పెన్షన్లు, వికలాంగులకు 6 రూపాయాలు పెన్షన్ పెంపు, సామాన్య కుటుంబాలకు ఉచిత ఇసుక, ఇలా ఎన్నో పధకాలు అమలు చేసి ఆంధ్రప్రజల ఆకాంక్షలకు అణుగుణంగా ఎన్డిఎ ప్రభుత్వం ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ది పధంలో ముందుకు వెళుతుందని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు ఆదినారాయణ, సాల్మాన్రాజు, వెంకటేశ్వర్లు, కనకాద్రి, బ్రహ్మయ్య, తిరుపతయ్య, తదితరులు పాల్గోన్నారు.

## కొట్టాలలో గ్రామ పొంగళ్ళు



**చేజర్ల జులై 16 ప్రభాతవార్త :** చేజర్ల మండల ంలోని కొట్టాలు గ్రామంలో మంగళవారం గ్రామ దేవత పోలేరమ్మ తల్లికి మహిళలు భక్తి శ్రద్దలతో పొంగళ్ళు పొంగించి మొక్కులు తీర్చుకు న్నారు. ఈ సందర్బంగా గ్రామంలో ప్రతి ఏడాది ఆనవా యితీగా అమ్మవారికి పొంగళ్ళు పొంగించి తమ మొక్కులను తీర్చుకుంటు ంటారు. గ్రామం లో ఈ ఏడాది వర్షాలు బాగా పడి పంటలు సమృ ద్దిగా పండాలని అమ్మవారిని మొక్కుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళలు, గ్రామ ప్రజలు పాల్గో న్నారు.

## శ్రావణ్కుమార్ను సన్మానించిన జనసేన సిద్దు



**బిట్రగుంట, జులై 16 ప్రభాతవార్త :** బోగోలు మండలం ముంగమూరు ఆదరణ కేంద్రంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రీసెర్చ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్లో రాష్ట్ర స్థాయి రెండవ ర్యాంక్ సాధించిన కట్టిపల్లి శ్రావణ్కుమార్ను కావలి జనసేన నాయకులు సిద్దు ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా సిద్దు మాట్లాడుతూ శ్రావణ్కుమార్ విద్య పట్ల పట్టుదలను అభినందిస్తున్నానని తెలిపారు. కావలి నియోజకవర్గంలో రాష్ట్ర స్థాయి రెండవ ర్యాంక్ రావడం అభినందనీయమన్నారు. ఆదరణ కేంద్ర సేవలు ప్రశంసనీయమని తెలిపారు. ఆదరణ కేంద్రానికి తనవంతు సహకారం వుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్డీఓ సమీక్ష



**మనుబోలు, జులై 16, ప్రభాతవార్త :** స్థానిక తహశీల్దార్ కార్యాలయానికి నెల్లూరు ఆర్డీఓ మలోల మంగళవారం ఉదయం విచ్చేశారు. కాసులు కురిపిస్తున్న వివాదస్పద భూముల వ్యవహారం ఈ ప్రాంతంలో సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ ప్రయత్నంలో ఆర్డీఓ కార్యాలయానికి రావడం చర్చనీయాంశమైంది. అయితే ఆర్డీఓ మలోల ఈ వ్యవహారం ఊసే ఎత్తకపోవడం గమనార్హం. పత్రికల్లో వచ్చిన వార్త పై కూడా ఆయన విచారణ జరపకపోవడం విమర్శలకు దారి తీస్తుంది. ఎన్నికల అనంతరం ఆర్డీఓ, తహశీల్దార్ ఇద్దరు మరో వారంలో బదిలీ అవుతారనే నేపధ్యంలో ముత్తుకూరు నుంచి మనుబోలు వచ్చి వెళ్ళిపోయారు. ఈ సమీక్షలో తహశీల్దార్ చిరంజీవి పాల్గొన్నారు.

## ఫుడ్ పాయిజన్ అయిన విద్యార్థుల్ని పరామర్శించిన జడ్పి చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ



**నెల్లూరు రూరల్, జులై 16, ప్రభాతవార్త :** నెల్లూరు ప్రభుత్వ వైద్యశాలలో చేరిననాయుడుపేట గురుకుల విద్యార్థులను సోమవారం జిల్లా హెడ్ క్వార్టర్లోని ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న విద్యార్థులను జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ పరామర్శించారు. నాయుడుపేట ఎల్ఏ సాగరం నందు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాటశాలలో కలుషిత ఆహారం తిని అస్వస్థకు గురైన విద్యార్థుల పరిస్థితి విషమంగా ఉండడంతో నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన 14 మంది విద్యార్థులను జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ పరామర్శించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని సంబంధిత వైద్య అధికారులకు మెరుగైన వైద్యం అందించాల్సిందిగా తగు సూచనలు, సలహాలు తెలిపారు. అలాగే తల్లిదండ్రులకు ధైర్యం చెప్పారు.

## మిషన్ శక్తి కోసం వంద రోజుల ప్రత్యేక అవగాహన కార్యక్రమం



**కావలి రూరల్, జులై 16 ప్రభాతవార్త :** మిషన్శక్తి కోసం జూన్ 21వ తేది నుండి అక్టోబరు 4వ తేది వరకు వంద రోజుల పాటు ప్రత్యేక అవగాహన, నమోదు డ్రైవ్ కార్యక్రమాన్ని కావలి ఐసిడిఎస్ కార్యాల యం నందు కావలి ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపివో కె.సౌజన్య, ఎసిడిపివో టి.శారదల ఆధ్వర్యంలో మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅ తిధిగా అల్లూరు ఎంపిడివో కె.జ్యోతి, డాక్టర్ టి.రమ్య, డాక్టర్ పి.వి.ఎల్.మాధురిలు పాల్గొని మహిళలు మీద జరిగే హత్యాచారాలు, మహిళల అక్రమ రవాణా, పివోసిఎస్వో యాక్ట్ బాల్య వివాహాల నిరోధక చట్టాల మీద, పిల్లల దత్తత మీద అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, మహిళా పోలీసులు, ఎఎన్యంలు, ఆశా వర్కర్లు, పొదుపు సభ్యులకు బేటి బచావో...బేటి పడావో కార్యక్రమానికి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సివో డి.ప్రసాద్, ఐసిడిఎస్ సిబ్బంది, ఓఎస్సి సిబ్బంది, కావలి సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## వెంకటగిరి ఎమ్మెల్యే కురుకొండను ఆశీర్వదించిన కావలి మురళీమోహన్ స్వామి



**కావలి, జులై 16 ప్రభాతవార్త :** వెంకటగిరి ఎమ్మెల్యే కురుకొండ రామకృష్ణను కావలి శ్రీ శైవక్షేత్రం శివశక్తి పీఠం ట్రస్ట్ శ్రీశ్రీశ్రీ మురళీమోహన్ స్వామి ఆశీర్వదించారు. మంగళవారం వెంకటగిరి ఎమ్మెల్యే నివాసానికి వెళ్లి ఆశీర్వదించారు. శంఖం ఊది మంత్రోచ్ఛారణ చేశారు. అంతా మంచి జరుగుతుందని ఆశీర్వదించారు.

## పోస్టాఫీసులో దొంగలు పడ్డారు



**మనుబోలు, జులై 16, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మనుబోలు కోదండరామపురం సర్వీసు రోడ్డులో ఉన్న సబ్పోస్టాఫీసులో సోమవారం రాత్రి దొంగలు పడ్డారు. సుమారు 2గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు పోస్టాఫీసు తాళం పగలగొట్టారు. పోస్టాఫీసు లోపలికి ప్రవేశించి లోపల రికార్డు గదులను చిందరవందర చేశారు. పోస్టాఫీసులో ఉన్న మని బాక్సు ను పగలగొట్టేందుకు విశ్వప్రయత్నం చేశారు. ఎంత సేపటికి క్యాష్ బాక్సు ఓపెన్ కాకపోవడంతో దొంగలు చేసిన ప్రయత్నం ఫలించలేదు. మంగళవారం ఉదయం ఎస్పీఎం రమణయ్య వెళ్లి చూడగా పోస్టాఫీసు తలుపు తెరిచి ఉండటం చూసి అవాక్కయ్యాడు. వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చాడు. ఎస్సై అజయ్కుమార్, పోలీసులు వెళ్లి పోస్టాఫీసును పరిశీలించారు. అదే సమయంలో క్లూస్ టీమ్బృందం పోస్టాఫీసుకు వచ్చి వేలిముద్రలను సేకరించారు. అదే సమయంలో గూడూరు నుండి తాళం బుర్రల నిపుణుడిని పిలిపించి క్యాష్ బాక్సు ను ఓపెన్ చేయించగా అందులో ఉన్న రూ.94వేల రూపాయలు భద్రంగా ఉంది. దీనిని ఓపెన్ చేసినందుకు తాళం బుర్రల నిపుణుడికి రూ.10వేలు రూపాయలు ఖర్చు కావడం విశేషం. దొంగలు పడి ఏమి ఎత్తుకెళ్ళకపోయినా క్యాష్ బాక్సు ఓపెన్ చేయడానికి రూ.10వేలు ఖర్చు కావడం పోస్టాఫీసు సిబ్బంది అవాక్కయ్యారు. ఎస్సై అజయ్కుమార్ కేసు నమోదు చేసి దొంగల కోసం గాలిస్తున్నారు.

## ప్రముఖ కవి గుంటూరు శేషేంద్ర శర్మ చిత్రపటం ఆవిష్కరణ



**తోటపల్లిగూడూరు, జులై 16, ప్రభాతవార్త :** మండలంలోని తోటపల్లిగూడూరు గ్రంధాల యంలో ప్రముఖ కవి అంతర్జాతీయ కీర్తి ఘటించిన గుంటూరు శేషేంద్ర శర్మ చిత్రపటాన్ని ఆవిష్కరించారు. మంగళవారం రచయితలు పాల్గొన్న ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ శాఖ కార్యదర్శి కుమార్ రాజా ఈ చిత్రపటాన్ని ఆవిష్కరించి ఉపన్యసించారు. ముందుగా స్థానిక ఎంపీడీఓ చిత్తూరు జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పలమనేరు బాలాజీ చిత్రపటాన్ని వారికి అందజేశారు. అనంతరం వారికి అందజేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుమార్ రాజా మాట్లాడుతూ స్వగ్రామమైన తోటపల్లి గూడూరులో వారి చిత్రపటాన్ని ఆవిష్కరించడం అరుదైన సంఘటన అని అన్నారు. అంతే కాకుండా గ్రంధాలయంకు శేషేంద్ర పేరు పెట్టేందుకు కూడా కృషి చేస్తానని అన్నారు. జిల్లాలోని రచయితలు దాదాపు 150 పుస్తకాలు గ్రంధాలయంకి బహుమానంగా అందజేయడం కూడా అభినందనీయమన్నారు. పలమనేరు బాలాజీ మాట్లాడుతూ ప్రఖ్యాతిగాంచిన శేషంద్ర స్వగ్రామంలో ఈ కార్యక్రమం నిర్వహించడం చాలా ఆనందదాయకమన్నారు. ఇలాగే వారి సాహిత్యాన్ని కూడా ప్రజల్లోకి ముఖ్యంగా యువతకు తీసుకెళ్లేందుకు జిల్లా రచయితలు కృషి చేయాలని కూడా అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి కుమార్ రాజా, చిత్తూరు జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు తోటపల్లి గూడూరు ఎంపీడీఓ పలమనేని బాలాజీతో పాటు కవులు ఈతకోట సుబ్బారావు, పాతూరి అన్నపూర్ణ, గోవిందరాజుల సుభద్రాదేవి, పెరుగు రామకృష్ణ, అవ్వారు శ్రీధర్బాబు, పాయసం సుబ్రహ్మణ్యం, గుండాల నరేంద్రబాబు, బి.శ్రీమన్నారాయణ, టేకుమళ్ళ వెంకటప్పయ్య, గ్రంధాలయం అధికారి మానస, శేషేంద్ర శర్మ కుటుంబ సభ్యులు గుంటూరు సుబ్రహ్మణ్యం, శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతి కార్యాలయంలో పాలకుల ఫోటోలు ఆవిష్కరణ



**జలదంకి, జులై16, ప్రభాతవార్తః** దేశ ప్రధాని నరేంద్రమోది, రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాడుడు, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్, ఉదయగిరి శాసనసభ్యుడు కాకర్ల సురేష్ చిత్ర పటాలను మంగళవారం జలదంకి మండ ల౦ అన్నవరం పంచాయతీ కార్యాల యంలో ఆవిష్కరించారు. మండలాధ్యక్షుడు గోచిపాతల వెంకటరమణయ్య ,స్థానిక ఎంపిటిసి సభ్యుడు కోర్సిపాటి మహదేవరెడ్డి, నాయకులు పూనూరు రామకృష్ణారెడ్డిజమ్మలపాళెం మాజీ సర్పంచ్ నక్కా మాధవరావు, జనసేన ఉదయగిరి నియోజకవర్గ నేత నిమ్మలపల్లి రామచైతన్య, చిత్తాబత్తిన మాస్తాన్రెడ్డికాసు చెంచునాయుడు, గంటా అశోక్, విఆర్ఓ చెన్నకృష్ణయ్య, పంచాయతి కార్యదర్శి రేవతి, కార్యాలయ సిబ్బంది గ్రామ పెద్దలు, ఎన్డిఎ అభిమానులు, తదితరులు పాల్గొని నిర్వహించిన కార్యక్రమం పండుగ వాతావరణంలో జరిగింది. ఎన్డిఎ జిందాబాద్ వంటి నినాదాలు మధ్య బాణాసంచాపేళుల్లు మిన్నంటుతుండగ నేతలు కేక్ను కట్చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈసందర్బంగ నాయకులు మాట్లాడుతు ఎన్డిఎ గెలుపు ఒక చారిత్రాత్మక మైనదని అభివర్ణించారు. వైసిపి హయాంలో రాష్ట్రం సర్వనాశనమైందని ఫలితంగనే ప్రజలు ఎన్డిఎ వైపు మొగ్గుచూపి కనీవిని ఎరుగనిరీ తిలో ఫలితాలు వచ్చేల చేశారన్నారు. సిఎం చంద్రబాబునాయుడు పగ్గాలు చేపట్టిన అనంతరం ఎన్నికలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగఅమలుచేస్తూ జనరంజక పాలనతో దూసుకు పోతున్నారన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలో శాసనసభ్యుడు కాకర్ల సురేష్ తన మార్కు పాలనతో వేనోళ్ళ కొనియాడ బడుతున్నాడని శ్లాఘించారు.

## గురుపౌర్ణమి అన్నదాన వితరణకు బిక్షాటన



**బిట్రగుంట, జులై16, ప్రభాతవార్తః** మండల కేంద్రమైన బోగోలులోని స్వర్గీయ అమరబచ్చు చారిటబుల్ ట్రస్ట్ అద్వర్యంలో నిర్వహించబడుతున్న శ్రీషిరిడి సాయిబాబా మందిరంలో ఈనెల 21వతేదీన జరుగనున్న గురుపౌర్ణమి అన్నదాన వితరణకొరకు సాయీ సేవకులు మంగళవారం బోగోలు పురవీధుల్లో బిక్షాటన చేపట్టారు. రెండు రోజులపాటు జరిగే ఈబిక్షాటనకు భక్తులు తమకు తోచిన ధన, వస్తు రూపేణ వితరణగ అందజేసినవి గురుపౌర్ణమి అన్నదాన కార్యక్రమానికి వినియోగిస్థామని సాయీ సేవకులు తెలిపారు.

## ఎల్ సి డి సి సర్వే పై శిక్షణ:



**ఉదయగిరి, జులై 16, ప్రభాతవార్త:** ఉదయగిరి సామాజిక ఆరోగ్య కేంద్రంలో వ్యాక్సిన్ రూమ్ నందు గండిపాలెం పి.హెచ్.సి, ఆశాలు, మగవాలంటీర్లు, ఏ.ఎన్.ఎం, మగ ఆరోగ్య సహాయకులకు, గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారిని డాక్టర్ ఎం శివకల్పన గార్ల ఆదేశాల ప్రకారం ఈ నెల 18వ తేదీ నుంచి వచ్చే నెల 2వ తేదీ వరకు నిర్వహించే ఎల్.సి.డి.సి సర్వే గురించి వైద్యాధికారిని ఎన్.వినీత, ఎమ్బిబిఎస్, ఆరోగ్య విద్యాధికారి కలసపాటి.వెంకట సుబ్బయ్య వారి ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ "కుష్టు వ్యాధి పైఅవగాహన కలిగి ఉండాలని" తెలియజేశారు. కుష్టు వ్యాధి పాపం వల్ల గాని, పూర్వ జన్మ కర్మఫలం వల్ల గాని, రాదని ఇది మైకో బ్యాక్టీరియం లేప్రే అనే బ్యాక్టీరియా ద్వారా వ్యాపిస్తుందని తెలియజేశారు. దీని లక్షణాలు శరీరంపై రాగి రంగు స్పర్శ లేని మచ్చలు, ముఖము నిగని గలాడుతూ ఉండటం, సత్తిముక్కు కనుబొమ్మల వెంట్రుకలు రాలుట, స్పర్శ తెలియకపోవడము, చేతులు కాళ్లు తిమ్మిర్లు ఎక్కువగా ఉండటం మొదలగు లక్షణాలు కనిపించిన వెంటనే ఆశా కార్యకర్తలు మరియు ఏ.ఎన్.ఎం లకు తెలియజేయాలని సూచించారు. పై లక్షణాలు శరీరంలో ఉన్న ఆలస్యం చేసినచో డిఫార్మటీ వచ్చి కాళ్లు చేతులు కన్ను అంగవైకల్యానికి గురి అవుతుందని తెలియజేశారు. ఆశా కార్యకర్తలు ఈ నెల 18వ తేదీ నుంచి వచ్చే నెల 2వ తేదీ వరకు ప్రతి ఇంటిని సందర్శించి ఆశా కార్యకర్త స్త్రీలను, మగ వాలంటీర్ పురుషులను పరీక్షించి మచ్చలు గల వారి పేర్లు నమోదు చేసుకొని వారికి రెఫరల్ స్లిప్పు ఇచ్చి వైద్యాధికారి వద్దకు పరీక్ష నిమిత్తం పంపవలెనని తెలియజేశారు. ప్రజలకు కుష్టు వ్యాధి అవగాహన కల్పించాలని "చేతులు కలపండి-కుష్టు వ్యాధి నిర్మూలించండి" అనే నినాదాలు తెలియజేయాలని సూచించారు. ప్రతి ఆశ కార్యకర్త, మగ వాలంటీర్ ప్రతిరోజు 15 నుంచి 25 గృహాలను సర్వే నిర్వహించి మచ్చలు గల వారిని గుర్తించి సమగ్ర నివేదికను ఏ.ఎన్.ఎం లకు ప్రతి రోజు రిపోర్టు ఇవ్వాలని తెలియజేశారు. ఏ.ఎన్.ఎం లు ఆశా కార్యకర్తల ఎల్సిడిసి ఇంటింటి సర్వేను ప్రతి రోజు పరిశీలించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు వై.చెన్నయ్య, టి.అంకమ్మ, సహాయకులు హసనయ్య, రబ్బాని, శ్రీనివాసులు, చంద్రమౌళి, మస్సు రలి ఏ.ఎన్.ఎం లు నూర్జహాన్.పద్మావతి, స్వాతి, షర్మిల తదితరులు పాల్గొన్నారు.

## మూడు ప్రాంతాల్లో బోర్లు ఏర్పాటు



**వింజమూరు, జులై16, ప్రభాతవార్త :** వింజమూరు పంచాయతీ పరిధిలోని జిబికెఆర్ ఎస్టీకాలనీ, జైభీంనగర్, బిఎస్ఎన్ఎల్ కార్యాలయం సమీపంలో నేషనల్ హైవే వారు తాగునీటి బోర్లను ఏర్పాటు చేశారు. స్థానిక జిబికెఆర్ ఎస్టీకాలనీలో బోర్పాయింట్ సందర్భంగా పంచాయతీ కార్యదరి ్శ శ్రీనివాసులురెడ్డి, సొసైటీ మాజీ చైర్మెన్ జూపల్లి రాజారావ్, ఎంపిటిసి సభ్యురాలు యాకశిరి భవానిలు కొబ్బరికాయను కొట్టి బోరును ప్రారంభించారు. ఈసందర్భంగా కార్యదర్శి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ నేషనల్ హైవే నిర్మాణంలో గతంలో పంచాయతీ వేసిన బోర్లను తొలగించి నేషనల్ హైవే వారు నూతనంగా బోర్లు వేశారు.

## భక్తుల సౌకర్యార్థం నాలుగు చక్రాల వాహనాలకు ప్రవేశం లేదు



**నెల్లూరు టౌన్, జులై 16, ప్రభాతవార్త :** నెల్లూరు బారా షహీద్ దర్గా రొట్టెల పండుగ సందర్భంగా భక్తుల సౌకర్యార్థం ఈ ఏడాది నాలుగు చక్రాలు అంతకుమించిన వాహనాలకు అనుమతి లేదని టీడీపీ నేత కోటంరెడ్డి గిరిధర్రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం దర్గా ప్రాంగణంలో ఏర్పాట్లను పరిశీలించారు. భక్తుల ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. నెల్లూరు బారా షహీద్ దర్గా వద్ద కార్పొరేషన్ అధికారులతో ఆయన గురువారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం నుంచి రొట్టెల పండుగ వైభవంగా ప్రారంభమవుతున్న నేపథ్యంలో రొట్టెల పండుగకు వచ్చే లక్షలాది మంది భక్తుల కోసం ఎటువంటి ఇబ్బందులు లేకుండా పెద్ద ఎత్తున ఏర్పాట్లను పూర్తి చేశామన్నారు. మరుగుదొడ్లు, తాగునీరు, ఉచిత వైద్యం, స్వర్ణాల చెరువు వద్ద వసతులు దగ్గర నుంచి ఈ ఏడాది మెరుగైన వసతులను కల్పించామన్నారు. భక్తుల ప్రయోజనాలే తమకు ముఖ్యమన్నారు. విద్యుత్, హెల్త్, ఫైర్, పోలీసు సిబ్బంది 24 గంటల దర్గా వద్ద నిరంతరం అందుబాటులో ఉంటారన్నారు. బారా షహీద్ దర్గా 70 మంది ఉత్సవ కమిటీకి సంబంధించి మొత్తం 7 జోన్లుగా విభజించి వారికి బాధ్యతలు అప్పగించారని అన్నారు. ఈ కార్యక్రమంలో బారా షహీద్ దర్గా చైర్మన్ షేక్ ఖాదర్ భాషా, పలువురు ఉత్సవ కమిటీ సభ్యులు సాబీర్ ఖాన్, శంషుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సమావేశంను విజయవంతం చేయాలి



**సైదాపురం, జులై 16, ప్రభాతవార్త :** రాజమండ్రి మావో భవన్లో ఈనెల 20న జరిగే రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సమావేశంను విజయవంతం చేయాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి డీపీ పోలయ్య తెలిపారు. మంగళవారం స్థానిక అఖిల భారత రైతు కూలీ సంఘం కార్యాలయంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం వ్యవసాయ దేశం అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీలంగా ఉద్యమించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతు కూలీ ప్రతినిధులు, ప్రజా స్వామిక వాధులతో రాష్ట్ర కౌన్సిల్ సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టీయు రాష్ట్ర సహాయ కార్యదర్శి కే.రమేష్, ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అంకయ్య, నాయకులు రవి, సుధాకర్, రమణరాజు, వెంకటయ్యలు పాల్గొన్నారు.

## బారాషహీద్ దర్గా రొట్టెల పండుగకు సర్వం సిద్ధం



**నెల్లూరు టౌన్, జులై 16, ప్రభాతవార్త :** మతసామరస్యానికి ప్రతీకగా ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ది చెందిన నెల్లూరు నగరంలోని బారా షహీద్ దర్గా రొట్టెల పండుగకు సర్వం సిద్దం సిద్దమైంది. కోర్కెల రొట్టెల కోసం దేశ విదేశాల నుంచి భక్తులు తరలివస్తున్నారు. భక్తజన కోర్కెల తరంగాలతో స్వర్ణాల చెఉవు సరికొత్త శోభను సంతరించుకుంది. నేటి నుంచి ఈనెల 21 వరకు ఐదు రోజుల పాటు అంగరంగ వైభవంగా పండుగను నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది. దేశ విదేశాల నుంచి భక్తజనం తరలి రావడంతో దర్గా ప్రాంగణం భక్తులతో కళకళలాడుతుంది. ఈనెల 17వ తేదీ సంధల్ మాల్, 18న గంధ మహోత్సవం, 19 నరొట్టెల పండుగ, 20న తలిఫా తేహ, 21న ముగింపు సభతో రొట్టెల పండుగ ముగియనుంది. రొట్టెల పండుగకు తరలివచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ఆనంద్ ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసంది. పారిశుధ్య నిర్వహణకు సుమారు 5 వేల మందికి పైగా సిబ్బందిని మున్సిపల్ అధికారులు నియమించారు. దర్గా ప్రాంగణాన్ని ఏడు జోన్లుగా విభజించి సూపర్వైజర్లను నియమించి పారిశుధ్య పనులు నిర్వహించేలా ఏర్పాట్లు చేశారు. 12 తాగునీటి స్టాల్స్ ఏర్పాటు చేసి నిరంతరం భక్తులకు స్వచ్ఛమైన నీటిని అందించనున్నట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు. జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ ఆధ్వర్యంలో 2 వేల మందితో పటిష్ట పోలీసు బందోబస్తు, 52 సీసీ కెమెరాలతో గట్టి నిఘా ఏర్పాటు చేశారు. ఘాట్ వద్ద నిరంతరం పరిశుభ్రంగా ఉంచేందుకు అగ్నిమాపక శాఖ ద్వారా 10 పంపుల ద్వారా వాటర్ను పంపింగ్ చేసేలా సిబ్బందిని నియమించారు. నాలుగు అగ్నిమాపక వాహనాలను కూడా దర్గా ప్రాంగణంలో అందుబాటులో ఉంచారు. 36 మంది ఈతగాళ్లు, రెండు బోట్లలో గస్తీ ఏర్పాటు చేసినట్లు మత్స్యశాఖ అధికారులు తెలిపారు. కసుమూరు, ఏఎస్పేట దర్గాలకు నిరంతరం బస్సులను నడుపనున్నారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మెడికల్ స్టాల్స్, 57 రకాల మందులు, అంబులెన్సులు అందుబాటులో ఉంచారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా ఎటువంటి విద్యుత్ ప్రమాదాలు జరగకుండా అన్ని ముందస్తు చర్యలు విద్యుత్ శాఖ అధికారులు చేపట్టారు. 12 మేజర్ , 13 మైనర్ పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేసి మరుగుదొడ్లు, తాగునీటి వసతి కల్పించారు. నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా పోలీసు యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టింది. రొట్టెల పండుగ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణకాంత్, జాయింట్ కలెక్టర్ సేథు మాధవన్ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేస్తున్నారు.

## జెబి కళాశాలలో డెంగ్యూ వ్యాధిపై అవగాహన సదస్సు



**కావలి రూరల్, జులై 16 ప్రభాతవార్త :** కావలి పట్టణంలోని జవహర్ భారతి డిగ్రీ కళాశాలలో బోర్డ్ ఆఫ్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ వారి ఆదేశాల మేరకు డెంగ్యూ నివారణపై అవగాహన సదస్సును మంగళవారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సుబ్రమణ్యంనాయుడు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుబ్రమణ్యం నాయుడు మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవాలన్నారు. చెత్తాచెదారాలను, వ్యర్ధాలను రోడ్డు మీద వేయకూడదన్నారు. కళాశాల కమ్యూనిటీ డెవలప్‌మెంట్ కోఆర్డినేటర్ వి.వసుంధరాదేవి మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి ప్రాణాంతకమని ఈ వ్యాధి దోమల ద్వారా వ్యాప్తి చెందుతుందని తెలిపారు. తగు జాగ్రత్తలు పాటించి అప్రమత్తంగా వుండాలన్నారు. సెల్ఫ్ ఫైనాన్స్ డైరెక్టర్, విశ్రాంత ప్రిన్సిపాల్ ఆర్.మాల్యాద్రి మాట్లాడుతూ దోమలు లేకుండా చూసుకోవాలన్నారు. నీరు నిల్వ వుండకూడని బ్లీచింగ్ చల్లుతూ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్ధినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వర్ణ దీపంలో శ్రీహరిరావు ఆధ్వర్యంలో అన్నదానం



**నెల్లూరు టౌన్, జులై 16, ప్రభాతవార్త :** నెల్లూరు నగరంలోని వేదాయపాలెం తల్పగిరి కాలనీ నందు గల స్వర్ణ దీపం చారిటబుల్ ట్రస్టు నందు ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పలమాల శ్రీహరిరావు ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు పుట్టిన రోజును పురస్కరించుకుని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీహరిరావు మాట్లాడుతూ వృద్ధులు, వికలాంగులు, అంధులు, నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడంలో ఎంతో సంతృప్తి ఉందని అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు బీసీల అభ్యున్నతి కొరకు రాష్ట్ర వ్యాప్తంగా రాజీలేని ఉద్యమాలు చేపట్టి బీసీలకు రాజకీయ చైతన్యం కల్పిస్తున్నారని, ఆయన భవిష్యత్తులో బీసీల కొరకు మరిన్ని ఉద్యమాలు చేయాలని భగవంతుడు ఆయనకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉంచాలని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చిలకపాటి మాల్యాద్రి, మన్నెం రాము గౌడ్, కిరణ్‌కుమార్, రామకృష్ణ, లక్ష్మీ ప్రసాద్ గౌడ్, శైలజ, హారతి, అంకమ్మ, వసంత, నెల్లూరు నగరానికి చెందిన బీసీ సంక్షేమ సంఘ కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## కౌలు రైతులు కార్డులు తప్పనిసరిగా పొందాలి



**కోవూరు జూలై 16 ప్రభాతవార్త :** పొలాలను కౌలుకు తీసుకుని వ్యవసాయం సాగు చేసే రైతులు తప్పనిసరిగా కైలు రైతు కార్డులు పొందాలని మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి తెలిపారు. కోవూరు మండలం ఇనమడుగు గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో మంగళవారం పంటసాగు హక్కు పత్రాలకు సంబంధించి రైతులకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కౌలు రైతులు సీసీఆర్‌సీ కార్డులు పొందడం వలన ప్రకృతి వైపరీత్యాల వలన పంట నష్టం జరిగితే నష్టపరిహారం పొందేందుకు అవకాశం ఉంటుందన్నారు. అదేవిధంగా బ్యాంకుల ద్వారా రుణాలు పొందేందుకు కూడా ఈ కార్డులు ఉపయోగపడతాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని కైలు రైతులు తప్పనిసరిగా ఈ కార్డులు పొందాలన్నారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ ఇలియాజ్ సీసీఆర్‌సీ కార్డులపై రైతులకు అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రమీలమ్మ, ఆత్మ మాజీ చైర్మన్ కొల్లారెడ్డి సుధాకర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు కొల్లా సునీల్‌రెడ్డి, గ్రామ రెవెన్యూ అధికారితో పాటు వ్యవసాయ సహాయకులు, రైతులు ఉన్నారు.

## మందుల వాడకంలో నిర్లక్ష్యం తగదు

**కోవూరు జూలై 16 ప్రభాతవార్త :** దీర్ఘకాలిక వ్యాధులతో బాధ పడుతున్న రోగులు క్రమం తప్పకుండా మందులు వేసుకోవాలని , లేనిపక్షంలో ఇబ్బందులు తలెత్తే పరిస్థితి వస్తుందని ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఇర్ఫాన్ తెలిపారు. కోవూరు మండలం ఇనమడుగు కొత్త దళితవాడ ప్రాంతంలో మంగళవారం ఎఫ్‌డీపీ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఈ సీజన్‌లో గర్భవతులు, బాలింతలు తప్పనిసరిగా మంచి పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. వీటితో పాటు అంగన్‌వాడీ కేంద్రాల్లో అందిస్తున్న బలవర్ధకమైన పౌష్టికాహారం కూడా క్రమం తప్పకుండా తీసుకోవాలన్నారు. గ్రామాల్లోని ప్రతి ఒక్కరూ ఆరోగ్య సిబ్బంది సలహాలు, సూచనలు తప్పక తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.



## 83 వేల రూపాయలు విలువ చేసే స్పీకర్ల వితరణ

**బిట్రగుంట, జులై 16 ప్రభాతవార్త :** బోగోలు మండలం కొండబిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామిని మంత్రించే స్పీకర్లను కావలికి చెందిన డాక్టర్ ఉమాచంద్ వితరణగా అందజేశారని ఆలయ కార్యనిర్వహణాధికారి అరవ రాధాకృష్ణ తెలిపారు. శ్రీ స్వామి వారి మంత్రం కొండ ప్రాంత పరిసరాలలో వినిపించే విధంగా 8 ఏర్పాటు చేసినట్లు వీటి విలువ 83 వేల రూపాయలువుంటుందని తెలిపారు. ఈ సందర్భంగా దాతకు కార్యనిర్వ హణాధికారి కృతజ్ఞతలు తెలిపారు.



## రైలు నుండి జారి పడి వ్యక్తి మృతి

**నెల్లూరుక్రైం, జులై 16, ప్రభాతవార్త ;** ప్రమాదవశాత్తు రైలు నుండి జారిపడి సుమారు 35 ఏళ్ల వయసు కలిగిన వ్యక్తి మృతి చెందిన సంఘటన స్థానిక పెన్నా రైల్వే వంతెన సమీపంలో మంగళవారం చోటు చేసుకుంది. మృతుడు పసుపు రంగు టీ షర్టు, బ్లూ కలర్ లోయర్ ధరించి ఉన్నారు. ప్రమాద విషయం తెలుసుకున్న నెల్లూరు ప్రభుత్వ రైల్వే ఎస్ఐ మాలకొండయ్య సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేపట్టారు.

## పచ్చని సంసారంలో నిప్పులు పోస్తున్న విజయసాయిరెడ్డి



**నెల్లూరు, జులై 16, ప్రభాతవార్త – వైద్యం :** వైసిపి రాష్ట్ర నాయకుడు రాజ్య సభ సభ్యుడు విజయ్ సాయి రెడ్డి తనకున్న డబ్బు మతంతో పలువురి పచ్చని సంసారాల్లో నిప్పులు పోస్తున్నాడని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణారెడ్డి ఆరోపించారు. మంగళవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ ప్రజల్లో రాజకీయవేత్తగా ఉంటూ పైకి నీతులు చెబుతూ మహిళల జీవితాలతో ఆటలాడుకుంటున్నాడని అందుకు నిదర్శనం విశాఖపట్నంలో ఎండోమెంట్‌లో పనిచేస్తున్న అసిస్టెంట్ కమిషనర్ శాంతి మదన్మోహన్ దంపతుల సంఘటనే ఒక ఉదాహరణ మాత్రమే అన్నారు. మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో విజయసాయి రెడ్డి నేను నెల్లూరు వాస్తవ్యుడనంటూ ఓట్స్ అడిగిన విజయసాయిరెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించాల్సిందే నెల్లూరులో ఉండగా విశాఖపట్నంలో ప్రెస్ మీట్ పెట్టడం హాస్యస్పందంగా ఉందన్నాడు. మదన్మోహన్ అనే వ్యక్తి మింట్ కాంపౌండ్‌లో పని చేసే కేంద్ర ఉద్యోగాన్ని గుర్తు చేశాడు. విజయసాయి రెడ్డి ఆయన సతీమణి సునందలో నాకు కోటి 60 లక్షలు ఇచ్చారని మదన్మోహన్ తెలిపారన్నాడు. ఇతను సెంట్రల్ గవర్నమెంట్ ఉద్యోగం కాబట్టి దీనిపై వెంటనే కేంద్రం విచారణ చేపట్టాలన్నాడు. మదన్మోహన్ రెడ్డి సతీమణి అయిన శాంతి. సుబ్బారెడ్డిల పేరుతో విల్లా రిజిస్ట్రేషన్ అయిందని ఆనం తెలియజేశారు. నిన్న హైదరాబాదులో విలేకరుల సమావేశంలో మదన్మోహన్ మాట్లాడుతూ నా బిడ్డకు ఫ్రెండ్ ఎవరు తెలియజేయాలని డీఎన్ఏ టెస్ట్ చేయాలని కోరడం జరిగిందని వెంకటరమణ రెడ్డి తెలియజేశారు. అందుకు కారణం విజయసాయి రెడ్డి కారణమని ఆయన నేరుగా చెప్పడం జరిగిందని అన్నాడు. కొలంబియాకి నువ్వు ఎవరితో వెళ్లావ్ అంటూ మదన్మోహన్ విజయ్ సాయి రెడ్డిని ప్రశ్నించాడన్నారు. ఒక ఎస్టీ మహిళను కూడా చూడకుండా మీ బూతంతా చేసేదానికి ఆమెనే ఒక పాములాగా వాడుకోవడం దుర్మార్గమని వెంకటరమణారెడ్డి ఆవేదన వ్యక్తం చేసారు. విజయ సాయిరెడ్డి నమ్ముకుని మదన్మోహన్ శాంతిలు నువ్వులు పాలతో ఇద్దరు ఆడబిడ్డలు ఉండే కుటుంబాన్ని రోడ్డు పాలు చేసావని విజయసాయి రెడ్డి పై ధ్వజమెత్తాడు. కావాలనే మా పార్టీ నేతలు కూడా ఈ విషయంపై నా పై బురద చల్లేందుకు ఇలాంటి వాటిని ప్రోత్సహిస్తున్నారని అన్న విషయాన్ని ఆనం గుర్తు చేశాడు. టీవీ 5 సాంబశివరావుని అమర్యాదగా మాట్లాడితే చెప్పు తెగిపోతుందని వెంకటరమణారెడ్డి హెచ్చరించాడు. నువ్వు పుట్టిన కుటుంబంలో మీ తండ్రులు తాతల మధ్యలో చేసి జైలుకు పోయిన కుటుంబం అని నువ్వేందిరా ఇతరుల గురించి మాట్లాడే అర్హత నీకు లేదంటూ ఆనం మండిపడ్డాడు. చంద్రబాబు నాయుడు ఇంట్లో నువ్వు బాత్రూంలు కడుగుతుంటే నీకు డైమండ్ కనిపించిందా విజయ్ సాయి రెడ్డి అంటూ హేళన చేశాడు. నన్ను రామోజీరావు ట్విట్టర్‌లో హింసిచ్చాడని, అసలు నీకు హిందీ వచ్చా అని విజయసాయి రెడ్డిని ప్రశ్నించాడు. బిడ్డలు పుట్టని విజయసాయి రెడ్డి బెయిల్ మీద ఉంటూ జనాలని భయపెడుతున్నాడని తక్షణమే అతని బెయిర్ రద్దు చేయాలని ఆనం డిమాండ్ చేశారు. గతంలో ఆదానీ డిస్టల్లర్స్, బీసీ పోర్ట్, వైజాగ్ ల్యాండ్స్, టిడిఆర్ బాండ్స్ పై ఏ నాడు కూడా సమాధానం చెప్పలేదన్నారు. వైజాగ్‌ని దోపిడి చేసింది. అతనేనని మదన్‌కి కోటి 60 లక్షలు ఛ్చింది. ఆయనేనని తక్షణమే సిబిఐ కేంద్ర ఉద్యోగికి, ఎంపి కోటి 60 లక్షలు ఎందుకొచ్చారో విజయ్ సాయి రెడ్డిని అరెస్టు చేసి విచారణ చేపట్టాలని డిమాండ్ చేసాడు. ఏది ఏమైనా మదన్ శాంతిల బిడ్డకి తండ్రి ఎవరో నిజానిజాలు తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నాడు. విశాఖపట్నంలో విజయసాయి రెడ్డి వల్ల అనేక కుటుంబాలలోని మహిళలు జీవితాలు నాశం అయిపోయాయని అలాంటి మహిళలు ఎవరైనా ఉంటే వారికి తాము అండగా ఉంటామని మీకు అండగా ఒక రాష్ట్రం హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత అండగా ఉంటుందని ఆనం తెలియజేశారు. గతంలో విజయ్ సాయి రెడ్డి లాంటి మంత్రులు ఎమ్మెల్యేలు వైసిపిలో ఎంతోమంది ఉన్నారని వాళ్ల వల్ల బాధితులైన మహిళలు కేసులు నమోదు చేస్తే తక్షణమే టిడిపి వారిపై చర్యలు తీసుకుని న్యాయం చేస్తుందన్నాడు. శాంతి మదన్మోహన్లు వారి బిడ్డల కోసమైనా కలిసి ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అలాగే మదన్మోహన్‌కి ఉద్యోమం ఆకాంక్షించాడు. అలాగే మదన్మోహన్‌కి ఉద్యోగం పోతుందని తెలిసినా నిజాయితీగా విజయసాయి రెడ్డి కోటి 60 లక్షలు డబ్బుని అందజేశాడని చెప్పిన ఆయన ధైర్యానికి నా హ్యాట్సాఫ్ అని వెంకటరమణారెడ్డి చెప్పారు. చివరిగా విజయసాయిరెడ్డికి బిడ్డలు పుడతారా పుట్టరా అని డెఎన్ఏ టెస్ట్ ద్వారా చేయాల్సి ఉందన్నారు.

## పారిశుధ్యానికి ప్రజలు సహకరించాలి



**కోవూరు జూలై 16 ప్రభాతవార్త :** గ్రామాల్లోని ప్రజలు తమ చెత్తా చెదారాలను ఎక్కడంటే అక్కడ పడవేయకుండా పంచాయతీ ఏర్కాటు చేసిన చెత్త కుండీలను ఉపయోగించుకోవాలని ఎంపీడీవో శ్రీరామాంజనేయులు తెలిపారు. కోవూరు పంచాయతీ పరిధిలోని హాల్ వీధి, లక్ష్మీనగర్, తదితర ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుధ్య పనులను మంగళవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొంతమంది చెత్తాచెదారాలను కాలువల్లో పడవేస్తున్నారని, ఆ విధంగా చేయడం వలన మురికి నీరు పారక ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. అదేవిధంగా పంచాయతీకి చెల్లించాల్సిన ఇంటి పన్నులు, కుళాయి పన్నులను సకాలంలో చెల్లించి పంచాయతీ అభివృద్ధికి పాటుపడాలన్నారు. అంతకుముందు ఆయన కోవూరు మండలంలోని అన్ని శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రతి సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. అదేవిధంగా స్పందనలో వచ్చే అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించి సకాలంలో వాటిని పరిష్కరించేలా చూడాలన్నారు. ప్రస్తుతం ఈ సీజన్‌లో వచ్చే వ్యాధులపై గ్రామాల్లోని ప్రజలకు అవగాహన కల్పించేలా ఆరోగ్య సిబ్బంది చొరవ తీసుకోవాలన్నారు. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో ఎక్కడా మంచినీటి పైపులు లీకేజీ లేకుండా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు రక్షిత నీటి పథకాలకు క్రమం తప్పకుండా క్లోరినేషన్ చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రస్తుతం దోమల నివారణకు గానూ ఫాగింగ్ యంత్రాలు ఉన్న పంచాయతీలు వాటిని ఉపయోగించుకునేలా దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ నాగూర్‌వలి, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, తదితరులు ఉన్నారు.

## పీర్ల చావిడిలో ప్రత్యేక ప్రార్థనలు



**కోవూరు జూలై 16 ప్రభాతవార్త :** ముస్లిం సోదరులు జరుపుకునే ముఖ్య పండుగల్లో ప్రధానమైన మొహర్రం వేడుకలు మండల కేంద్రమైన కోవూరులో ఘనంగా జరుగుతున్నాయి. నాలుగు రోజుల పాటు అత్యంత పవిత్రంగా జరిపే ఈ పీర్ల పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పీర్ల చావిడిలో ముజావర్లు ప్రవక్త మహమ్మద్‌కు సంబంధించిన పలు విషయాలను గురించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ ప్రాంతాన్ని విద్యుద్దీపాలతో అత్యంత వైభవంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు హాజరై ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

## కౌలు రైతులకు అవగాహన

**విడవలూరు, జులై 16, ప్రభాతవార్త:** మండలంలోని వావిళ్ళ, గాదెలదిన్నె గ్రామాలలో పంటలు చేసుకుంటున్న కౌలు రైతులకు మంగళవారం కౌలు రైతులకు అవగాహన కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి వెంకట కృష్ణయ్య నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క కౌలు రైతు ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు పొందాలంటే కౌలు గుర్తింపు కార్డులు తప్పనిసరిగా పొందాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో కుమార్, వి ఏ ఏ శరణ్ బాబు, కౌలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన నాయకుల కోర్ కమిటీ సమావేశం



**నెల్లూరు, జులై16 ప్రభాతవార్త–విద్య :** మంగళవారం నగరంలోని స్థానిక గోమతినగర్‌లోని జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యాలయంలో నెల్లూరు నగర, రూరల్ పార్టీ నాయకుల కోర్ కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీనాయకులు మాట్లాడుతు తమ పార్టీ జాతీయ మీడియా ప్రతినిధి, నెల్లూరు జిల్లా పరిశీలకులు వేములపాటి అజయ్ కుమార్ సారథ్యంలో 15మంది సభ్యులతో కోర్ కమిటీని ఏర్పాటుచేయటం జరిగిందన్నారు. ఈ సభ్యుల ఆధ్వర్యంలో నేడు సమావేశాన్ని నిర్వహించామని, ఇందులో కోర్ కమిటీ సభ్యులు, డివిజన్ నాయకుల పరిచయ కార్యక్రమం భవిష్యత్ కార్యచరణ, పార్టీని బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలు, తదితర అంశాలను చర్చించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ ఇన్‌చార్జ్ జమీర్, కోర్ కమిటి సభ్యులు నూనె మల్లిఖార్జున యాదవ్, గునుకుల కిషోర్, కె.కృష్ణారెడ్డి, ఏటూరి రవికుమార్, నాగరత్నం యాదవ్, పావుజెన్ని చంద్రశేఖర్‌రెడ్డి, శ్యామ్, శ్రీపతి రాము, రాజేష్, శ్రీరామ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆదేశాలు రాకముందే ఆడబిడ్డ నీది ప్రచారం

**విడవలూరు, జులై 16, ప్రభాతవార్త :** విడవలూరు మండలంలో ముఖ్యంగా విడవలూరు గ్రామంలో గత 10 రోజులుగా ఆడబిడ్డ నిధికి కొత్త అప్లికేషన్ కి అర్హతులు అని ఒక తప్పుడు కరపత్రం పంపిణీ చేస్తూ ఉన్నారు. అందులో 12 రకాల జిరాక్స్ పత్రాలు వచ్చేనెల నుంచి రడీగా ఉంచుకోండి అని ముద్రించి ఆ కరపత్రాన్ని జిరాక్స్ లు చేసి స్వయంగా మండల పార్టీ అధ్యక్షుడు కార్యకర్తలు అందరికీ పంపిణీ చేస్తూ అవి ప్రజలకు తెలియజేయండి అంటూ సామాన్య ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. ఈ తప్పుడు పత్రాలు స్వయానా మండల పార్టీ అధ్యక్షుడే పంపిణి చేస్తుండటంతో టీడీపీ కార్యకర్తలు కూడా ప్రభుత్వ ఆదేశాల అని నమ్ముతున్నారు. వాస్తవానికి ఇప్పటివరకు ప్రభుత్వం నుండి ఆడబిడ్డ నిధి కానీ తల్లికి వందనం పథకాలు పై ఎలాంటి మార్గదర్శకాలు రాలేదు ఇది గత నాలుగు రోజుల క్రితం ఒక క్యాబినేట్ మంత్రి కూడా మీడియా సమావేశంలో తెలియజేశారు అధికారులు కూడా మాకు ఎలాంటి మార్గదర్శకాలు రాలేదు అని ధ్రువీకరించారు. కావున ప్రజలు ఇలాంటి వదంతులు నమ్మవద్దు కార్యకర్తలు కూడా ప్రభుత్వం నుండి మార్గదర్శకాలు వచ్చే వరకు సంయమనం పాటించండి తప్పుడు సాంకేతాలు వెళతాయి అని గమనించగలరు. ప్రభుత్వం నుండి స్పష్టమైన మార్గదర్శకాలు వచ్చిన వెంటనే ప్రభుత్వ అధికారులు వివరంగా నాయకులు, కార్యకర్తలకు తెలియజేస్తారు. ప్రభుత్వం నుండి అలాంటి స్పష్టమైన ఆదేశాలు వచ్చేవరకు టీడీపీ నాయకులు కార్యకర్తలు సంయమనం పాటించవల్సిందిగా మనవి పలువురు నాయకులు తెలియజేశారు.

## జసనేన పార్టీ సభ్యత్వ నెముదు విజయవంతం చేయండి



**రాపూరు, జూలై16ప్రభాతవార్త :** జనసేన పార్టీ సభ్యత్వ నెముదు కార్యక్రమం ఈ నెల 18వ తేది గురువారం నుండి నిర్వహించనున్నట్లు రాపూరు మండల జనసేన నాయకుడు జల్లెళ్ళ రజేష్ కోరారు. మంగళవారం ఆయన రాపూరులో మాట్లాడుతూ జనసేన పార్టీ అలిండియా మీడియా ప్రతినిధి అజయ్ కుమార్ సూచనల మేరకు ఈ కార్యక్రమం చెపడుతున్నట్లు తెలిపారు. ఈ నెల 18వ తేది నుండి ఈ నెల 28 వ తేది వరకు నిర్వహించనున్న సభ్యత్వ నమోదులో జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొని గ్రామాలలో పెద్ద ఎత్తున సభ్యత్వ నెముదు చేయించాలని కోరారు.

## పేట దర్గా వద్ద ఏర్పాట్లను పరిశీలించిన ఆర్‌డిఒ మధులత



**అనుమసముద్రంపేట, జులై16, ప్రభాతవార్త :** ఏఎస్‌పేట మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన హజరత్ ఖాజా రహమతుల్లా నాయబేరసూల్ వారి దర్గాకు నెల్లూరు బారా షహీద్ రొట్టెల పండుగ సందర్భంగా వచ్చే భక్తులకు వక్ఫ్‌బోర్డ్ , రెవెన్యూ, పోలీస్, పంచాయతీ అధికారులు చేసిన ఏర్పాట్లను ఆత్మకూరు ఆర్‌డిఒ కె.మధులత మంగళవారం పరిశీలించారు. ముందుగా దర్గాలో ఏర్పాటు చేసి బారికేడ్లు, షామియానాలు, మంచినీటి వసతి, అన్నదాన ఏర్పాట్లను పరిశీలించిన ఆర్‌డిఒ ఇఒ ద్వారా వివరాలను తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలోని వీధులను పరిశీలించి దర్గాకు వచ్చే వాహనాలకు పార్కింగ్‌ప్రదేశం తదితర వాటిని పరిశీలించారు. అలాగే స్థానిక ఎస్ఐ తో పోలీస్ బందోబస్తు గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రొట్టెల పండుగకు దర్గాకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఇప్పటికే అధికారులు ఏర్పాట్లు చేశారని భక్తుల రాకను దృష్టిలో పెట్టుకొని వారికి అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తులు ప్రశాంతంగా హజరత్ స్వామిని దర్శించుకొని జాగ్రత్తగా తమ స్వస్థలాలకు చేరుకోవాలని ఆమె కోరారు. ఈకార్యక్రమంలో దర్గా వక్ఫ్‌బోర్డ్ ఇఒ షేక్ మొహమ్మద్ హుసేన్, తహసిల్దార్ కె.రవికుమార్, ఎంపిడిఒ వెంకటేశులు, ఎస్ఐ కె.ప్రసాద్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, విఆర్‌ఒలు పాల్గొన్నారు.

## రాపూరులో వేడుకగా ప్రారంభమైన పీర్ల పండుగ

**రాపూరు, జూలై16ప్రభాతవార్త :** రాపూరు మండలంలో మెహ్రం(పీర్ల), పండుగ వేడుకలు ఘనంగా ప్రారంభమైనాయి. ఇందులో బాగంగా మండలంలోని రామకూరు, పెనుబర్తి, ఓబులాయపల్లి గ్రామాలతో పాటు రాపూరు పంచాయితీలోని మసీదుపేట, రాపూరులో వున్న 4 చావిఢిలలో పీర్లను పెట్టెలలో నుండి కిందకు దించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున తప్పెట్ల మొత నిర్వహించారు. ప్రధానంగా రాపూరులోని పెద్ద పీర్ల ఛావిడిలో బుదవారం తెల్లవారుజామున పీర్లు ఎత్తుకున్న భక్తులు అగ్ని గుండ ప్రవేశం చేస్తారు. ఈ సందర్బంగా మంగళవారం పెద్ద ఫీర్ల ఛావిడి వద్ద పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించారు. కులమతాలకు అతీతంగా ఈ పీర్ల పండుగ వేడుకలలో హిందూ, ముస్తీం వేడుకలో పాల్గొని పీర్లను దర్శించుకున్నారు.

## కలిగిరమ్మను దర్శించుకున్న మన్నేటి.



**కలిగిరి, జూలై16, ప్రభాతవార్త;** తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి , మన పౌండేషన్ అదినేత మన్నేటి వెంకట రెడ్డి మంగళవారం కలిగిరమ్మ తల్లిని దర్శించుకున్నారు. గత మూడు రోజులనుండి కలిగిరిలో కలిగిరమ్మ తల్లి తిరుణాళ్ల జరుగుతున్నాయి. ఈక్రమంలో మన్నేటి వెంకట రెడ్డి అమ్మవారిని దర్శించుకొని పూజలు జరిపించి, అమ్మవారి ఆశీర్వాదాలు పొందారు. ఈసందరర్భంగా ఆలయ పూజారులు, ఆలయ పెద్దలు వెంకట రెడ్డిని సత్కరించారు. అనంతరం మన్నేటి మాట్లాడుతూ గత కొంతకాలంగా కలిగిరమ్మ తిరుణాళ్లలో పాల్గొని అమ్మవారికి పూజలు చేయింకుంటానని అమ్మవారి దయ వల్ల అంతా మంచే జరుగుతుందన్నారు. నియోజకవర్గంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆతల్లిని కోరుకున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆలయ పెద్దలుఅంకిరెడ్డి, పూజారి వెంగయ్య, జనసేన నాయకులు బండారు లక్ష్మీన్నారాయణ , శివ, దిలీఫ్, తదితరులు పాల్గొన్నారు.

## తెల్లపాడులో కౌలు రైతుల సమావేశం.

**కలిగిరి, జూలై15, ప్రభాతవార్త :** కలిగిరి మండలం తెల్లపాడు, గంగిరెడ్డిపాళెం సచివాలయ పరిదిలలో మంగళవారం పంటసాగు హక్కుపత్రాలు మంజూరుకై రైతులకు, కౌలు రైతులకు సమావేశం జరిగింది. ప్రభుత్వం పంట సాగుదారులకు ఇచ్చే సిసి ఆర్‌సి కార్డుల ద్వారా పట్టాదారులకు ఎలాంటి నష్టం వటిల్లదన్నారు. సిసి ఆర్‌సికార్డుల ద్వారా సాగుదారునికి కేవలం పండించిన పంటపైనా హక్కు ఉంటుందన్నారు. పంట సాగుదారులకు సబ్సిడీవిత్తనాలు, ఎరువులు, బ్యాంకులనుండి పంటకు రుణాలు పొందేందుకు పనికి వస్తుందన్నారు. అంతేగాక తాను పండించిన పంటనుమార్కెట్లో అమ్ముకోవడానికి వీలౌతుందన్నారు. ఈ కార్డ కేవలం 11నెలలు మాత్రమే పనిచేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో రైతులు అదికారులు పాల్గొన్నారు.



## విద్యార్థులను పరామర్శించిన అరుణమ్మ



నెల్లూరు, జులై 16, ప్రభాతవార్త - వైద్యం కలుషిత ఆహారంతో అనారోగ్యానికి గురై నగరంలోని సర్వజన ప్రభుత్వ పెద్ద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నాయుడుపేట గురుకుల పాఠశాల విద్యార్థులను మంగళవారం జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ పరామర్శించారు. నాయుడుపేట, ఎల్ఏ సాగరం నందు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో కలుషిత ఆహారం తిని అస్వస్థకు గురైన విద్యార్థుల పరిస్థితి విషమంగా ఉండడంతో నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన 14 మంది విద్యార్థుల ఆరోగ్య పరిస్థితికి తెలుసుకొని సంబంధిత వైద్య అధికారులకు మెరుగైన వైద్యం అందించవల్సిందిగా తగు సూచనలు, సలహాలు తెలియజేశారు. అలాగే తల్లి దండ్రులకు ధైర్యం చెప్పారు.

## లోకేష్‌ను కలిసిన జనసేన నేత



**కోవూరు జూలై 16 ప్రభాతవార్త :** రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను మంగళగిరిలోని ఆయన సచివాలయంలో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కలిశారు. ఈమెతో పాటు కోవూరు నియోజకవర్గ జనసేన కేర్ టేకర్ సీహెచ్ శ్రీనివాసులురెడ్డి కూడా కలిసి పుష్పగుచ్ఛంతో అభినందించారు. ఈ సందర్భంగా కోవూరు నియోజకవర్గంకు సంబంధించిన పలు విషయాలపై మంత్రితో ప్రత్యేకంగా చర్చించారు.




## కుష్టు వ్యాధి నివారణ సామాజిక బాధ్యత



**నెల్లూరు, జులై 16, ప్రభాతవార్త - వైద్యం** కుష్టు వ్యాధితో ఏర్పడిన అంగవైకల్య నివారణకు ఆశాలు, ఏఎన్ఎంలు కృషి చేయాలని, వ్యాధి నివారణ సామాజిక బాధ్యత అని వైద్యాధికారి డాక్టర్ ఇమ్రాన్ తెలిపారు. జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మంగళవారం వైఎస్ఆర్ నగర్ యుపిహెచ్‌సి పట్టణ ఆరోగ్య కేంద్రంలో జిల్లా కుష్టు వ్యాధి నిర్మూలన సంస్థ, కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కుష్టు వ్యాధి మీద అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న వైద్యాధికారి డాక్టర్ ఇమ్రాన్ మాట్లాడుతూ జులై 18వ తేదీ నుండి ఆగష్టు 2వ తేది వరకు జరుపతలపెట్టిన ఇంటింటి కుష్టు వ్యాధి సర్వే కార్యక్రమం జరుగుతుందని, ముందస్తు గుర్తింపే కుష్టు వ్యాధి నిర్మూలన సాధ్యమని, ప్రతి ఒక్క ఆశ, ఆరోగ్య కార్యకర్త ఈ నెల 18వ తేది నుండి ఆగస్టు 2వ తేదీ వరకు గుర్తించాలని సూచించారు. డిపిఎంఓ డా. బివి సుబ్బయ్య మాట్లాడుతూ మైక్రో బ్యాక్టీరియమ్ లెప్రే అనే బ్యాక్టీరియా వలన ఈ వ్యాధి వస్తుందని, చర్మంపై స్పర్శ లేని, నొప్పి, దురదలేని మచ్చలు, చర్మంపై ఎర్రని లేదా రాగిరంగు మచ్చలు, కనురెప్పలు పూర్తిగా మూయలేకపోవడం, నొప్పిగా ఉన్న నరములు, చేతులు, పాదాలు, నరాల నందు తిమ్మిర్లు కలిగి ఉండడం, కాళ్ళు నఉుండి చెప్పులు జారిపోవడం, చేతులు, పాదాలయందు నొప్పి తెలియని గాయాలు, పుండ్లు కలిగి ఉండడం లాంటి సమస్యలు ఉన్నవారిని గుర్తించాలని తెలియజేశారు. జిల్లా పిహెచ్‌పి అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్, హాస్పిటల్ కోఆర్డినేటర్ కొండాపురం వెంకటేశ్వర్లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సాయినాథునికి అభిషేక పూజలు



**కోవూరు జూలై 16 ప్రభాతవార్త :** కోవూరులోని జాతీయ రహదారిలో వెలసి ఉన్న షిరిడీ సాయిబాబా మందిరంలో 22వ గురుపూర్ణిమ సప్తాహ మహోత్సవ కార్యక్రమాలు వైభవంగా కొనసాగుతు న్నాయి. ఈ ఉత్సవాలను పురస్కరించుకుని ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు జగదీష్ స్వామి ఆధ్వర్యంలో పంచామృతాభిషేకం, సాయి సహస్ర నామార్చన కార్యక్రమాలను సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం స్వామివారికి పూలంగి సేవ, పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా చేపట్టారు. ఈ సందర్భంగా సాయినామ సంకీర్తనలు,సత్సంగ కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో చేపట్టారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా వారధి సెంటర్‌కు చెందిన నారా వెంకటేశ్వర్లు దంపతులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకురాలు పచ్చిపాల సుజాత, ఫౌండర్ ట్రస్టీ పచ్చిపాల గోపాల్‌రెడ్డి, ధర్మకర్తలు పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, పచ్చిపాల మల్లికార్జునరెడ్డి, తదితరులు ఉన్నారు.




## శ్రీ వీర అభయాంజనేయ స్వామిని దర్శించుకున్న
### సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



పొదలకూరు, జులై 16, ప్రభాతవార్త పొదలకూరులోని శ్రీ వీర అభయాంజనేయ స్వామి వారిని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దర్శించుకు న్నారు. ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్య నాయుడుతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొదట సోమిరెడ్డిని, కొమ్మి లక్ష్మయ్యలను ఆత్మీయ ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడూతూ గత ఐదేళ్ల వైసిపి పాలనలో జరిగిన విధ్వంసం నుంచి సర్వేపల్లి నియోజకవర్గం త్వరగా కోలుకునే శక్తిని ఇవ్వాలని ఆంజనేయ స్వామిని కోరుకున్నట్లు తెలిపారు. వైసిపి పాలనలో పేదల ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్ మూతపడింది. ప్రజల దాహం తీర్చే మెగా వాటర్ ప్లాంట్ మూలన పడిందన్నారు. సోమశిల దక్షిణ కాలువ పనులు నిలిచిపోయిందని కండలేరు ఎడమ కాలువ లిఫ్‌కు 10 కోట్లు కరెంటు బిల్లు చెల్లించ కుండా పెండింగ్ పెట్టారన్నారు. ఇరిగేషన్ పనుల పేరుతో చేసిన మరో భారీ కుంభకోణం గురించి వివరాలు బయటకు వస్తున్నాయన్నారు. ప్రతిదోపిడిని వెలుగు లోకి తెస్తామని,దుర్వినియోగమైనప్రజల సొత్తుప్రతిరూపాయినీరికవరీ చేస్తామన్నారు.

## నేడు రాపూరులో ఎమ్మెల్యే కురుగొండ్ల జన్మదిన వేడుకలు



రాపూరు,జూలై16ప్రభాతవార్త మండల కేంద్రమైన రాపూరులో బుదవారం వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ జన్మదిన వేడుకలనువైభవంగా నిర్వహించనున్నట్లు రాపూరు మండల తెలుగుదేశం పార్టీ ఆధ్యక్షుడు దందోలు వెంకటేశ్వర రెడ్డి తెలి పారు. ఉదయం 9 గంటలకు రాపూరులోని యం పీడీఓ కార్యయలయం ఆవరణలో ఎమ్మెల్యే జన్మ దినం సందర్బంగా కేక్‌కట్ చేయడం జరుగుతుం దని తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు,అనుభంద సంఘాల నాయకులు ,సర్పంచ్‌లు,యం పీటీసిలు ,బిజే పి.జనసేన నాయకులు పాల్గోని విజయవంతం చేయాలని కోరారు.

## టిడిపిలోకి చేరికలకు కృష్ణవేణి



**నెల్లూరు, జులై 16, ప్రభాతవార్త - వైద్యం :** సర్వేపల్లి నియోజకవర్గం పరిధిలోని తోటపల్లి గూడూరు మండలం కోడూరు మేజర్ పంచాయితీ సర్పంచ్ యాటగిరి కృష్ణవేణి వైసిపి పార్టీని వీడి సోమిరెడ్డి సమక్షంలో మంగళవారం టిడిపిలో చేరారు. నగరంలోని వేదాయపాలెంలో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆత్మీయ ఆహ్వానం పలికారు. బిల్లులపై సంతకాల కోసం వైసిపి నాయకులు పెట్టిన వేధింపులు తట్టుకోలేక ఊరువదిలి పెట్టి వరిగొండలో తలదాచుకుంటున్న సర్పంచ్ యాటగిరి కృష్ణవేణి ఒక గిరిజన ప్రజాప్రతినిధికి వైసిపి పాలనలో నిలువ నీడ లేకుండా చేయడం బాధాకరమన్న సోమిరెడ్డి కృష్ణవేణికి తెలుగుదేశం పార్టీలోకి ఆత్మీయ ఆహ్వానం పలుకుతున్నామని చంద్రమోహన్ రెడ్డి అన్నారు. కోడూరు పంచాయితీ అభివృద్ధికి మా సంపూర్ణ సహకారాలు ఉంటాయని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి హామీ ఇచ్చారు. వైసిపి పాలనలో ఎదుర్కొన్న ఇబ్బందులను చెప్పుకుని ఆవేదన వ్యక్తం చేశారు. మళ్లీ ఇప్పుడు గ్రామానికి వెళ్లి టిడిపి ప్రభుత్వ సహకారంతో పంచాయితీ అభివృద్ధికి కృషి చేస్తానని సర్పంచ్ కృష్ణవేణి తెలిపారు.

## పేట దర్గా వద్ద ఏర్పాట్లు పూర్తి : ఇఓ హుస్సేన్



**అనుమసముద్రంపేట, జులై16,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఏఎస్‌పేటలోని స్థానిక ఖాజారహతుల్లా నాయబేరసూల్ వారి దర్గాలో బారాషహీద్ రొట్టెల పండుగకు వచ్చే భక్తుల కొరకు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తిచేశామని దర్గా ఇఓ షేక్ మొహమ్మద్ హుస్సేన్ తెలిపారు. మంగళవారం దర్గా వక్ఫ్‌బోర్డ్ కార్యాలయంలో స్థానిక విలేకర్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్బంగా ఆయన మాట ఆలడుతూ 11వ తేదీ ఆత్మకూరు ఆర్‌డిఓ అన్ని శాఖల అధికారులకు తెలిపిన సూచనల మేరకు తమకు ఇచ్చిన సూచనల ప్రకారం ఇప్పటికే దర్గాలో క్యాలైన్లు , షామియానాలు, ప్రత్యేక షెల్టర్లు, చల్లటి తాగునీరు, అన్నదానం తదతితర ఏర్పాట్లను పూర్తిచేశామని, బుధవారం నుండి వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని వారికి అవసరమైన వసతులను సమకూరుస్తామన్నారు. దర్గాలో నిర్వహించే అన్నదాన కార్యక్రమంలో పాలు పంచుకునే భక్తులు తమ కార్యాల యం వద్ద సంప్రదించాలన్నారు. ఆర్‌డిఓ ఆదేశాల మేరకు తహసిల్దార్ , ఎంపిడిఓ, మెడికల్, పోలీస్ అధికారులు ఇప్పటికే వారి వారి సిబ్బందిని దర్గాలో డ్యూటీల కొరకు ఏర్పాటు చేశారని , అన్ని శాఖల అధికారులు ఇఓతో సమన్వయమై ఏర్పాట్లు చూసుకోవాలని ఆర్‌డిఓ ఆదేశించినట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర వక్ఫ్‌బోర్డ్ సిఇఓ ఆదేశాల మేరకు గతంలో లాగే ఈసారి కూడా మెరుగైన వసతులు సమకూర్చినట్లు ఇఓ తెలిపారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా ప్రశాంతమైన వాతావరణంలో దర్శనాలు చేసుకొని క్షేమంగా తమ స్వస్థలాలకు తిరుగు ప్రయాణం కావాలని ఆయన కోరారు.

## ఓవెల్‌లో ప్రారంభమైన 10ఏ నావెల్ యూనిట్ ఎన్‌సిసి



నెల్లూరు,జులై16 ప్రభాతవార్త-విద్య నగరంలోని స్థానిక అన్నమయ్య సర్కిల్ వద్ద గల ఓవెల్ ఐసిఓ, 5ఎఫ్ పాఠశాలల్లో మంగళవారం క్యాడెట్ కార్ప్స్ ,10ఎ నావెల్ యూనిట్ ఎన్‌సిసి ని ఘనంగా ప్రారంబించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతి థులుగా ఎన్‌సిసి కమాండింగ్ అధికారి గనేష్‌గోదంగావే, సూపరిండెంట్ సాగర్‌ముకుంద్, అధికారులు అరుణ్ కుమార్ శర్మ, రాథోడ్‌వెంకటేష్‌లు పాల్గొని జ్యోతి ప్రజ్వల చేసి కార క్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు ఎన్‌సిసి అనగానే విద్యార్థులకు ఆరీ ్మ,నేవీ, ఎయిర్ వింగ్ లలో శిక్షణ మాత్రమే ఇచ్చే సంస్థ అని భావిస్తుంటారని, అయిత తాము విద్యార్థులకు క్రమశిక్షణ, గత దేశ భక్తి గల పౌరులుగా కూడా స్వచ్చందంగా కళాశాలల్లో శిక్షణ ఇవ్వటం జరుగుతుందన్నారు. ఓవెల్ విద్యాసంస్థల డైరెక్టర్ ఆర్.వేణు మాట్లాడుతు దేశభక్తి, వ్యక్తిత్వ వికాసం, సమాజం పట్ల గౌరవం పెరగాలంటే విద్యార్థులు ఎన్‌సిసిలో చేరాలని పిలుపునిచ్చారు. ఆయన పిలుపు మేరకు 8,9,10 తరగతులు చదివే సుమారు 50 మంది విద్యార్థులు ఎన్‌సిసిలో చేరి వారి దేశభక్తిని చాటుకున్నారు. విద్యాసంస్థల సిఈఓ ఆర్.ప్రమీల, జీఎం మహదేవ్, ఈడి బాలు, డిజిఎం శ్రీనివాసులు, ప్రిన్సిపాల్ యూ.రమణయ్య నాయుడు,రఫీ,మీనాక్షి, డిజిఎం గంగాదర్, కిషోర్‌హర్షవర్ధన్ తదిత రులు పాల్గొన్నారు.

## నూతన సాంకేతిక మార్పులపై అవగాహన పెంచుకోవాలి



కోవూరు జూలై 16 ప్రభాతవార్త : సాంకేతిక రంగంలో వస్తున్న నూతన మార్పులను ఇంజనీరింగ్ విద్యార్థులు పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ అన్నారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో తృతీయ సంవత్సరం సీఎస్ఈ విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేందుకు ఇటువంటి కార్యక్రమాలను తరచుగా నిర్వహిస్తున్నామన్నారు. ముఖ్యంగా విద్యార్థులు ఇటువంటి వాటిని పూర్తిస్థాయిలో అవగాహన చేసుకుని అభివృద్ధిలోకి రావాలన్నారు. ఈ సందర్భంగా జావెన్ టెక్నాలజీస్ హైదరాబాద్ సంస్థ ద్వారా మూడవ సంవత్సరం ఇంజనీరింగ్ విద్యార్థులకు డేటా అనలటిక్స్ విత్ ఫైథాన్ అనే అంశంపై శిక్షణ కల్పించారు. ఈ కార్యక్రమంలో సీఎస్ఈ విభాగాధిపతి ఆర్. రజిని, సమన్వయకర్తగా వి. పూజిత వ్యవహరించారు.

## ఉదయగిరి పెద్ద చెరువును లొడేస్తున్న మట్టి మాఫియా



**ఉదయగిరి,జులై 16,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఉదయగిరిలోని పెద్ద చెరుకులో జెసిబిలను ఉపయోగించి పదుల సంఖ్యలో ట్రాక్టర్లను వినియోగించి చెరువు కట్టను సైతం లెక్కచేయకుండా నిబంధనలకు విరుద్ధంగా మట్టిని లోడేస్తున్న మట్టి మాఫియా మీద ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం ప్రజలను విస్మాయానికి గురి చేసింది.మంగళవారం ఉదయం నుండి పెద్ద చెరువులోని మట్టిని ఇటుక బట్టీలకు అనధికారంగా తరలిస్తున్న ట్రాక్టర్లను స్థానికులు గమనించి ఇరిగేషన్ అధికారులకు సమాచారం ఇవ్వగా వారి నుండి ఎలాంటి చర్య లేకుండా పోయిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు అధికారులకు పెద్ద చెరువు మట్టిని తరలిస్తున్నారని విన్నవించిన పట్టించుకోకపోవడం మట్టి మాఫియా కు ఇరిగేషన్‌శాఖ అధికారులకు లోపాకార ఒప్పందం కుదిరినట్లు ప్రజలు అనుమానిస్తున్నారు.లక్షల రూపాయల ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ మట్టి మాఫియా చేస్తున్న అరాచకాలకు అధికారులు వంతు పాడటం శోచనియం.ఈ విషయమై ఇరిగేషన్ శాఖ డీఈ చంద్రమౌళి వివరణ కోరగా అలాంటిదేమీ లేదు మా సిబ్బందని పంపించి చర్యలు తీసుకున్నాము అక్కడ ఎలాంటి జెసిబిలు కానీ ట్రాక్టర్లు కానీ లేవని సమాధానం ఇచ్చారు.కానీ పెద్ద చెరువులోకి వెళ్లి చూడగా యదేచ్చగా జెసిబి తో మట్టి తవ్వకాలు తవ్వుతూ టాక్టర్లతో మట్టిని తరలిస్తూ మీడియా కంటపడింది.మట్టి మాఫియాను వెనకేసుకు వస్తున్న ఇరిగేషన్ శాఖ అధికారులు ఏ ఉద్దేశంతో వారికి వంతు పాడుతున్నారో అర్థం కావడం లేదని స్థానిక ప్రజలు చర్చించుకుం టున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టి చెరువు యొక్క స్థితి మారకుండా కట్ట కోతకు గురికాకుండా ఉండే విధంగా మట్టి తవ్వకాలను ఆపేయాలని అందుకు సహకరించే అధికారులు మీద చర్యలు చేపట్టాలని ప్రజలు ఆశిస్తున్నారు.

## వైభవంగా పల్లకి సేవ



**కోవూరు జూలై 16 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో మంగళవారం ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలు సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం నాగవల్లి పత్రాలతో ప్రత్యేక పూజలు చేపట్టారు. పల్లకి సేవ కార్యక్రమాలను కన్నుల పండువగా నిర్వహిం చారు. అనంతరం ప్రసాద విత రణ కార్యక్రమాన్ని చేపట్టారు. రుత్వికులు సుబ్బ య్య స్వామి, నందకుమార్ స్వామి, భక్తులు ఉన్నారు.

## ఇసుక బండిని ఢీకొట్టిన ఆటో పలువురుకి గాయాలు





**బుచ్చి జులై 16 ప్రభాత వార్త** బుచ్చిరెడ్డి పాళెంలోని ముంబాయి రహదారిలో ఇసుక బండిని ఆటో ఢీకున్న సంఘటనలో కొంతమందికి గాయాలు అయ్యాయి. ఎఎ స్పేట దర్గా నుండి తిరిగి వస్తున్న క్రమంలో వేకోజామున బుచ్చిరెడ్డిపాళెం సమీపంలో ముందు వెళుతున్న ఇసుక బండిని ఆటో తగలడంతో ఆటో బోల్తాపడింది. అందులో ప్రయాణిస్తున్నతెలంగా ణాకు చెందిన ప్రయాణికులకు గాయాలుఅయ్యాయి.వెం టనే వారినిబుచ్చిరెడ్డిపాళెంలోని ప్రభుత్వ వైద్య శాలకుత రలించారు.బుచ్చిపోలీసులుకేసు విచారిస్తున్నారు.